

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
19వ వసంతంలోకి ...
ఎన్టీఆర్ కృష్ణా
మంగళవారం 24 ఫిబ్రవరి 2026 పేజీలు 8


# నేటి నుండి ఆంధ్రప్రదేశ్ స్టేట్ లెజిస్లేచర్ స్పోర్ట్స్ 2026

- ఈ నెల 24, 25, 26 తేదీలలో మూడు రోజులపాటు నిర్వహణ
- క్రికెట్, కబడ్డీ, వాలీబాల్, చెస్ బ్యాట్మెంటన్ వంటి 14 క్రీడాంశాలలో పోటీలు
- శాప్ చైర్మన్ అనిమిని రవి నాయుడు





**విజయవాడ బ్యూరో, మేజర్ న్యూస్ :** ప్రజా ప్రతినిధుల మధ్య స్నేహపూర్వక వాతావరణాన్ని పెంపొందించేందుకు, క్రీడలను ప్రోత్సహించేందుకు ఆంధ్రప్రదేశ్ స్టేట్ లెజిస్లేచర్ స్పోర్ట్స్ - 2026" ను ఘనంగా నిర్వహించడం జరుగుతుందని శాప్ చైర్మన్ అనిమిని రవి నాయుడు తెలిపారు. మూడు రోజుల పాటు (ఫిబ్రవరి 24, 25, 26) నిర్వహించే లెజిస్లేచర్ స్పోర్ట్స్ 2026 నిర్వహణపై సోమవారం నగరంలోని ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో షాప్ చైర్మన్ పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ నగరంలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం, దండమూడి రాజగోపాలరావు ఇండోర్ స్టేడియం వేదికలుగా ఈనెల 24,25,26 తేదీలలో ఈ క్రీడలు జరగనున్నాయన్నారు. రేపు (మంగళవారం) మధ్యాహ్నం 3:00 గంటలకు గౌరవ సభాపతి అయ్యన్న పాత్రుడు చేతుల మీదుగా ఈ క్రీడా ఉత్సవం ప్రారంభం కానుందన్నారు. 156 మంది శాసనసభ్యులు, శాసన మండల సభ్యులు, రాష్ట్ర మంత్రులు ఈ క్రీడలలో పాల్గొననున్నారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కె. పవన్ కళ్యాణ్, మానవ వనరుల శాఖ మంత్రి మంత్రి నారాలోకేష్ తదితరులు ఈ వేడుకలో పాల్గొంటారన్నారు. క్రికెట్, కబడ్డీ, వాలీబాల్, టగ్ ఆఫ్ వార్, అథ్లెటిక్స్, బ్యాడ్మింటన్, చెస్, క్యారమ్స్ వంటి మొత్తం 14 రకాల క్రీడాంశాలలో పోటీలు నిర్వహించనున్నామన్నారు. మిగతా 2లో...

## రెవెన్యూ క్లినిక్‌తో..

### భూ సమస్యలకు సరైన చికిత్స

- జిల్లాలో విజయవంతంగా అమలవుతున్న విధానం
- ఇప్పటివరకు 388 దరఖాస్తుల స్వీకరణ
- ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



**విజయవాడ, ఫిబ్రవరి 23, మేజర్ న్యూస్ :** ప్రజల భూ సమస్యల పరిష్కారంలోనూ స్పీడ్ ఆఫ్ డూయింగ్‌కు ప్రాధాన్యమిస్తూ గౌరవ ముఖ్యమంత్రి మార్గదర్శకాలకు అనుగుణంగా అందుబాటులోకి తెచ్చిన రెవెన్యూ క్లినిక్ జిల్లాలో విజయవంతంగా అమలవుతోందని.. ఫిబ్రవరి 16వ తేదీ వరకు రెవెన్యూ క్లినిక్ ద్వారా 332 దరఖాస్తులు స్వీకరించగా.. 97 దరఖాస్తులను పూర్తిస్థాయిలో పరిష్కరించినట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఓ ప్రకటనలో తెలిపారు. మిగిలినవి వివిధ దశల్లో ఉన్నట్లు పేర్కొన్నారు. తాజాగా సోమవారం నిర్వహించిన రెవెన్యూ క్లినిక్‌లో 56 దరఖాస్తులు స్వీకరించినట్లు తెలిపారు. వీటిని కూడా క్షుణ్ణంగా పరిశీలించి సత్వర పరిష్కారానికి కృషిచేయనున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలో 2026, జనవరి 5న రెవెన్యూ క్లినిక్ సేవలను అందుబాటులోకి తీసుకురాగా విజయవాడ, నందిగామ, తిరువూరు రెవెన్యూ డివిజన్ల నుంచి ఫిబ్రవరి

2



## ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు

వివరాలు 8లో...



## నేటి నుండి శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం పునఃప్రతిష్ట మహోత్సవాలు

వివరాలు 8లో..

## స్వచ్ఛమైన ఓటర్ల జాబితా తయారీకి సహకరించాలి

### జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ



వివరాలు 8 లో

(మొదటిపేజీ తరువాయి)

## రెవెన్యూ క్లినిక్‌తో భూ సమస్యలకు సరైన చికిత్స

16వ తేదీ వరకు 332 దరఖాస్తులు రాగా.. వీటిలో 22ఏకు సంబంధించి 36 దరఖాస్తులు ఉన్నాయన్నారు. అదే విధంగా ఆర్‌వోఆర్‌కు సంబంధించి 59, మ్యుటేషన్లకు సంబంధించి 18, ఎఫ్-లైన్ 70, ఇతర సమస్యలకు సంబంధించి 121 అర్జీలు రాగా రెవెన్యూ సేవలకు సంబంధించి 28 దరఖాస్తులు వచ్చినట్లు వివరించారు. రెవెన్యూ ఫిర్యాదులను వేగంగా, నాణ్యతతో పరిష్కరించేందుకు రెవెన్యూ క్లినిక్‌లు పగడ్బందీగా పనిచేస్తున్నాయని.. మండల తహసీల్దార్లు, ఆర్డీవోలు రికార్డులతో సహా అందుబాటులో ఉంటున్నారన్నారు. అడంగల్‌లో తప్పుల సవరణ, ఎఫ్ లైన్ అర్జీలు, రీసర్వే సమస్యలు, జాయింట్ ఎల్‌పీఎం సమస్యలు, 22ఏ నిషేధిత భూముల రిజిస్టర్ నుంచి పట్టా భూములను తొలగించుట, ఆక్రమణల తొలగింపు, ఆర్‌వోఎఫ్ ఆర్ పట్టా, డీ పట్టా సమస్యలు, ఇళ్ల స్థలాల పట్టాలు, భూ సేకరణ సమస్యలు వంటి వాటిని వీలైనంత త్వరగా పరిష్కరించడంలో రెవెన్యూ క్లినిక్ కీలకపాత్ర పోషిస్తున్నట్లు వివరించారు. సాంకేతికపరమైన భూ సమస్యలు, మీ భూమి వెబ్‌సైట్‌కు సంబంధించిన సమస్యలు, సుమోటో కరెక్షన్స్, అడంగల్ నకళ్లు, కంబైన్డ్ స్కెచ్‌లు వంటివాటికి సంబంధించి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి.. అప్పటికప్పుడే పరిష్కరిస్తున్నట్లు వివరించారు. ప్రజలు అనవసరంగా కార్యాలయాల చుట్టూ తిరగకుండా ఒకే వేదికపై సమస్యల పరిష్కారం లభించేలా ఈ కార్యక్రమం దోహదం చేస్తుందన్నారు. రెవెన్యూ వ్యవస్థలో పారదర్శకత, బాధ్యతాయుత వ్యవహారం, ప్రజల నమ్మకాన్ని పెంపొందించడంలో రెవెన్యూ క్లినిక్‌లు కీలక పాత్ర పోషిస్తున్నాయని కలెక్టర్ డా. జి. లక్ష్మీశ స్పష్టం చేశారు.

## డిమాండ్ల పరిష్కారానికై అంగన్‌వాడిల రిలే నిరాహార దీక్షలు

**పామర్రు మేజర్ న్యూస్ :** పెండింగ్‌లో ఉన్న తమ డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ పామర్రు ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం ముందు అంగన్‌వాడి కార్యకర్తలు, సహాయకులు సోమవారం రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు. ఈ దీక్షా శిబిరాన్ని సందర్శించిన సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఒ.గంగాధర్ ప్రసాద్ మాట్లాడుతూ గత ప్రభుత్వం హయాంలో పెండింగ్‌లో ఉన్న అంశాలను అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేస్తామని హామీ ఇచ్చిన కూటమి ప్రభుత్వం ఇప్పటివరకు ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంతో అనివార్య పరిస్థితులలో అంగన్ వాడి కార్యకర్తలు, ఆయాలు వారి డిమాండ్లు సాధన కొరకు ఆందోళనకు దిగాల్సి వచ్చిందన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు వారి డిమాండ్లు పరిష్కరించడానికి వెంటనే చర్యలు తీసుకోవాలని, లేకుంటే గతంలో మాదిరిగా ఆందోళన తీవ్రతరం చేయాల్సి వస్తుందని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంగన్ వాడిలకు పోరాటాలు కొత్తవి కాదని, వారు విధులలో చేరినప్పటి నుండి నిరంతరం పోరాటాల ద్వారానే హక్కులను సాధించుకున్న ఘనత వారికి ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా కళ్ళు తెరిచి వాళ్ల డిమాండ్లను పరిష్కరించాలన్నారు. నిరసన దీక్షను పామర్రు మండల సిఐటియు అధ్యక్షుడు ఐ.రాజు, పామర్రు ప్రాజెక్ట్ అధ్యక్షులు కె.ఉమారాణి ప్రారంభించారు. సెక్టార్ లీడర్స్ ఎస్.శ్రీదేవి, జి.ప్రేమలత, సిహెచ్.చిన్నారి, ఎస్.రాజేశ్వరి, జి.జ్యోతి, ఉమామహేశ్వరి, అంగన్ వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ సోమేశ్వర స్వామి నందీశ్వర గణపతి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం ఆహ్వానం

**ఇబ్రహీంపట్నం మేజర్ న్యూస్ :** రాయనపాడు గ్రామంలో 25న శ్రీ సోమేశ్వర స్వామి నందీశ్వర గణపతి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి విగ్ర ప్రతిష్ట మహోత్సవంలో భాగంగా సోమవారం నుండి మూడు రోజులపాటు విశేష పూజలు నిర్వహిస్తున్నారు. సోమవారం అంకురార్పణ గణపతి హోమం సోమవారం ఉదయం గోపూజ అదే విధంగా ఉదయం 9 గంటలకు విశేషంగా నూతన విగ్రహాలకు గ్రామ ఉత్సవాన్ని నిర్వహించారు. రాయనపాడు గ్రామంలో శ్రీ భీమేశ్వర స్వామి ఆలయ ప్రతిష్ట మహోత్సవంలో భాగంగా సోమవారం విశేష కార్యక్రమాలు మండల ప్రజలంతా 25న జరుగు మహోత్సవ కార్యక్రమంలో పాల్గొనాలని ఆలయ కమిటీ కోరారు.

## విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రత్యేక టైలరింగ్ శిక్షణ

**ఇబ్రహీంపట్నం మేజర్ న్యూస్ :** భవిత సెంటర్‌లో సోమవారం ఎంపీపీఎస్ (ఆర్ ఎస్) భవిత సెంటర్‌లో, ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల తల్లిదండ్రులకు, టైలరింగ్ శిక్షణ కార్యక్రమము నేర్పించడం ప్రారంభించినారు. ముఖ్య అతిథులుగా, సమగ్ర శిక్ష స్టేట్ ఐఇ కోఆర్డినేటర్, అన్నపూర్ణ మేడం,అసిస్టెంట్ ఐ ఇ కోఆర్డినేటర్ వనజ, డిస్ట్రిక్ ఐడి కోఆర్డినేటర్ నారాయణ, విద్యాశాఖ అధికారి పుష్పలత, హెచ్‌ఎం నరసమ్మ, ప్రత్యేక ఉపాధ్యాయులు, చంద్రావతి, ఉష తల్లిదండ్రులు పాల్గొన్నారు, అన్నపూర్ణ మేడం మాట్లాడుతూ, సమగ్ర శిక్ష నుంచి వచ్చే అలవెన్సు, సమగ్ర శిక్ష చేస్తున్న కార్యక్రమాల గురించి అన్నిటి గురించి తల్లిదండ్రులకు, వివరించారు, వృత్తి విద్య కోర్స్ చక్కగా నేర్చుకోవాలని ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఇంకా ఇలాంటి మంచి మంచి కార్యక్రమాలు చేపడతామని వివరించారు. గవర్నమెంట్ నుంచి ఎన్నో కార్యక్రమాలు మీకోసం చేపడతామని,వాళ్లకి చెప్పినారు. ఈ కార్యక్రమానికి మిషన్లో అన్ని సప్లై చేసిన వారు ( డోనార్స్) వివి సత్యనారాయణ డాక్టర్ తాంకూర్ మిస్టర్ ఎస్ దర్శన మిస్టర్ రాబిన్ మిస్టర్ వి పేరంపుల్ ఆర్ శ్రీనివాసరావు లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# నేటి నుండి ఆంధ్రప్రదేశ్ స్టేట్ లెజిస్లేచర్ స్పోర్ట్స్ 2026

(మొదటిపేజీ తరువాయి)

క్రికెట్‌లో మొత్తం 6 జట్లు పోటీ పడుతున్నాయని. పల్లా శ్రీనివాస్, నాదెండ్ల మనోహర్, సత్యకుమార్ యాదవ్, కొలుసు పార్థసారథి, కొల్లు రవీంద్ర, అచ్చెన్నాయుడు కెప్టెన్లుగా వ్యవహరిస్తారన్నారు. అలాగే కబడ్డీలో వాసంశెట్టి సుభాష్, భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి, బి.సి. జనార్ధన్ రెడ్డి, రఘురామకృష్ణంరాజు నేతృత్వంలో నాలుగు జట్లు తలపడతాయన్నారు. హోం మంత్రి వంగలపూడి అనితతో పాటు మహిళా ఎమ్మెల్యేలు, మంత్రులు క్రికెట్, బ్యాడ్మింటన్ వంటి క్రీడల్లో చురుగ్గా పాల్గొని తమ క్రీడా నైపుణ్యాన్ని చాటనున్నారన్నారని అన్నారు. మీడియాకు ప్రత్యేక గ్యాలరీ, ప్రత్యక్ష ప్రసార (గాఐజవ) లింకులు కూడా ఏర్పాటు చేయడం జరిగిందని శాప్ చైర్మన్ అనిమిని రవి నాయుడు అన్నారు. శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి మాట్లాడుతూ నిత్యం బిజీగా ఉండే ప్రజా ప్రతినిధులకు ఈ క్రీడలు ఒక గొప్ప ఉపశమనాన్ని ఇస్తాయన్నారు. గెలుపోటముల కంటే అందరూ కలిసి ఆడుకోవడం, నవ్వుతూ గడపడమే ఈ క్రీడల ప్రధాన ఉద్దేశ్యం అని తెలిపారు. గత ఏడాది నిర్వహించిన క్రీడల విజయవంతం స్ఫూర్తితో, ఈ ఏడాది మరింత ఉత్సాహంగా వీటిని నిర్వహిస్తున్నామని శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి అన్నారు. శాసనసభ్యులు ఎస్. విజయ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఆంధ్రప్రదేశ్‌ను 'క్రీడా ఆంధ్రప్రదేశ్' గా మార్చాలని పిలుపునిచ్చారన్నారు. గతంలో ఆయన హయాంలోనే గచ్చిబౌలి వంటి అంతర్జాతీయ క్రీడా ప్రాంగణాలు నిర్మించబడ్డాయన్నారు. కరోనా తర్వాత శారీరక దృఢత్వంపై అవగాహన



పెరిగిందని, ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో క్రీడలను భాగం చేసుకోవాలని ఆయన కోరారు. నేటి తరం యువత సెల్‌ఫోన్లకు అతుక్కుపోతున్నారని, వారిని శారీరక శ్రమ వైపు మళ్లించడానికి క్రీడలే ఏకైక మార్గమని శాసనసభ్యులు అభిప్రాయపడ్డారు. శాసనమండలి సభ్యులు బి. కళ్యాణ చక్రవర్తి మాట్లాడుతూ... గతంలో పెద్దలు ప్రారంభించిన క్రీడా సంప్రదాయాన్ని తిరిగి కొనసాగించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈవెంట్‌లో మొత్తం 14 రకాల క్రీడా విభాగాలు ఉన్నాయన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ సహకారంతో క్రీడలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు శాసన మండలి సభ్యులు కళ్యాణ్ చక్రవర్తి తెలిపారు. పాత్రికేయులు సమావేశంలో శాప్ సభ్యులు పాల్గొన్నారు.

# సి.సి ఫుటేజ్‌ని పరిశీలించిన అధికారులు







**మొవ్వ మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన మొవ్వలోని2.వ నెంబరు రేషన్ షాప్ డీలర్ నెరుసు శ్రీనివాసరావు కు సంబంధించిన రేషన్ షాపులో సరుకు నిల్వలపై సమీపంలోని బ్యాంక్ ఆఫ్ బరోడా సీసీ కెమెరా ఫుటేజ్ లో నమోదైన సిసి ఫుటేజ్ లను సోమవారం సాయంత్రం మండల తహసిల్దార్ కే. మస్తాన్, కూచిపూడి ఎస్.ఐ సి. హెచ్ సురేష్, డిప్యూటీ తహసిల్దార్ కే. శ్రీనివాసరావు, ఏ. విజయదుర్గా బృందం పరిశీలించింది.రేషన్ షాప్ డీలర్ పై గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మండవ.శ్రీకృష్ణ ఈనెల 2వతేదీన ప్రజా సమస్యల పరిష్కార వేదిక మీకోసం లో ఫిర్యాదు చేశారు. ఆ ఫిర్యాదు మేరకు రెవెన్యూ అధికారుల బృందం విచారణ జరిపి 24 కేజీలు మాత్రమే బియ్యం వ్యత్యాసం ఉందని నిర్ధారించారు. అనంతరం అధికారుల బృందం చేపట్టిన విచారణలో 7వ తేదీ నుంచి 10వ తేదీ లోపు279 కిలోల బియ్యం వ్యత్యాసం ఉన్నట్లు అధికారుల బృందం నిర్ధారించి సస్పెండ్ చేశారు. దీంతో సంతృప్తి చెందని ఫిర్యాదుదారుడు ఈనెల 9వ తేదీన ప్రజా సమస్యల పరిష్కార వేదిక మీకోసం లో ఫిర్యాదు చేశారు. ఆ ఫిర్యాదు లోని సమాచారాన్ని పరిగణలోకి తీసుకొని రేషన్ షాప్ కి ఎదురుగా గల బ్యాంక్ ఆఫ్ బరోడా సి.సి.కెమెరాలను పరిశీలించారు.6వతేది రాత్రి 11 గంటల 51 నిమిషముల నుంచి 12 గంటల 36 నిమిషాల వరకు టాటా ఏసి వ్యాన్ ఆగి ఉండటాన్ని అధికారులు గుర్తించారు. అయితే అదే సమయంలో ఆ రేషన్ షాపుకు సంబంధించిన డీలర్ శ్రీనివాసరావు ఆరు పర్యాయాలు రేషన్ షాపు రోడ్లో స్కూటీపైసంచరించడం అధికారుల బృందం గుర్తించారు. రేషన్ షాపులో షార్టేజ్ ఉన్న సరుకును వ్యాన్ లో తీసుకొచ్చి రేషన్ షాపు వెనుక భాగాన గల ద్వారం ద్వారా బియ్యాన్ని షాపులోకి దిగిమతిచేసినట్లు ఫిర్యాదుదారుడు ఆరోపిస్తున్నాడు. అయితే బ్యాంక్ ఆఫ్ బరోడా సిసి కెమెరా ఫుటేజ్ లో ఆగి ఉన్న వ్యాన్ నుంచి ఎలాంటి సరుకు ఎగుమతి దిగుమతి చేసినట్లు కనిపించకపోవడం గమనర్హం. ఆ సమయంలో ఆ వ్యాను రేషన్ షాపు సమీపంలో ఎందుకు ఉందని, ఆ వ్యాను ఎక్కడి నుంచి వచ్చిందని, వాటిపై సమగ్ర విచారణ జరిపి నివేదిక ఇవ్వాల్సిందిగా కూచిపూడి ఎస్సై చావా సురేష్‌కు తహసిల్దార్ మస్తాన్ సూచించారు. రేషన్ షాప్ అవకతవకలు వ్యవహారంలో స్థానిక అధికారులు వ్యవహరిస్తున్న తీరుపై అనుమానాలను వ్యక్తం చేస్తూ సంబంధిత అధికారులపైకూడా చర్యలు తీసుకోవాలని ఫిర్యాదుదారుడు మండవ శ్రీకృష్ణ మీకోసంలో ఫిర్యాదు చేయడం గమనర్హం. ఈ సీసీ ఫుటేజ్ పరిశీలనలో ఫిర్యాదుదారుడు మండవ. శ్రీకృష్ణ,రేషన్ షాప్ డీలర్ ఎన్. శ్రీనివాసరావులు ఉన్నారు.

## కృష్ణబాయమ్మ మరణం తీరనిలోటు



**ఘంటసాల, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని తాడేపల్లి గ్రామ మాజీ ఉపసర్పంచ్, టీడీపీ అధ్యక్షులు యార్లగడ్డ వీరభద్రరావు మాతృమూర్తి కృష్ణబాయమ్మ మరణం తీరనిలోటని స్థానిక శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ ఆవేదన చెందారు. ముందుగా కృష్ణదండ వేసి ఘన నివాళులర్పించారు. టీడీపీ సీనియర్ నాయకులు పరుచూరి సుభాష్ చంద్రబోస్, అరవపల్లి బాపయ్య, వేమూరి వెంకయ్య, సూరపనేని శివరావ్రప్రసాద్, మొవ్వ కోటేశ్వరరావు (బాచి), కంఠమనేని చిన్నా, కొడాలి లక్ష్మణరావు. బొందలపాటి శ్రీరామమూర్తి పాల్గొన్నారు.

## ఘనంగా జటావత్ రెడ్డి 26 వర్ధంతి



**ఘంటసాల, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని తెలుగురావుపాలెం గ్రామంలో కామ్రేడ్ జటావతు రెడ్డి 26వ వర్ధంతి సందర్భంగా సర్పంచ్ రాచూరి ప్రసాద్ బాబు అధ్యక్షుతన సంతాప సభ నిర్వహించారు. పాటూరు రామయ్య (మాజీ శాసన సభ్యులు) వాకా రామచంద్రరావు, రెడ్డి కుమారులు బాలాజీ, హోతి రాముడు, కుమార్తె పార్వతి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి



**ఇబ్రహీంపట్నం మేజర్ న్యూస్ :** నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నట్లు మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు వెల్లడించారు. ఇబ్రహీంపట్నం మండలంలోని దాములూరు గ్రామంలో రూ.20 లక్షల మండల పరిషత్ నిధులతో నిర్మించనున్న తాగునీటి పైపులైన్ నిర్మాణానికి, చిలుకూరు గ్రామంలో రూ.25 లక్షల మండల పరిషత్ నిధులతో నిర్మించనున్న డ్రైనేజీ నిర్మాణానికి ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు సోమవారం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ కృష్ణా నది పరివాహక ప్రాంతం పక్కనే ఉన్నప్పటికీ దాములూరు గ్రామంలో ప్రజలు తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నారని, వారి సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా ఇక్కడ రూ.20 లక్షలతో తాగునీటి పైపులైన్ నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు వెల్లడించారు. రానున్న వేసవి దృష్ట్యా కూడా ఇక్కడ పైపులైన్ నిర్మాణం అనివార్యమన్నారు.చిలుకూరు గ్రామంలో ప్రజల చిరకాల వాంఛ అయిన పక్కా డ్రైనేజ్ నిర్మాణానికి రూ.25లక్షలతో చర్యలు చేపట్టినట్టు వెల్లడించారు. స్వచ్ఛంద్ర-స్వర్ణాంధ్ర లక్ష్యంతో గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలనే ప్రధాన ధ్యేయంతో కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఆయా పనులకు నిధులు మంజూరు చేసిన ఎంపీపీ పాలడుగు జ్యోత్స్న ని, పాలకవర్గాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నేతలు పాల్గొన్నారు.

# నగరంలో నవాబ్ కేఫ్ చిత్ర యూనిట్ సందడి



**విజయవాడ మేజర్ న్యూస్ :** నవాబ్ కేఫ్ చిత్ర యూనిట్ నగరంలో సందడి చేసింది. విడుదలైన అన్ని ప్రాంతాలలో ఈ చిత్రానికి ప్రేక్షకుల నుంచి విశేష స్పందన వస్తున్న నేపథ్యంలో ప్రేక్షకులను నేరుగా కలిసి వారికి కృతజ్ఞతలు తెలియజేసేందుకు విజయోత్సవ యాత్ర చేపట్టినట్లు హీరో శివ కందుకూరి తెలిపారు. విజయవాడ బందర్ రోడ్డు ట్రెండ్ సెట్ మాల్‌లోని క్యాపిటల్ సినిమాస్‌లో నవాబ్ కేఫ్ చిత్రం విజయవంతంగా ప్రదర్శనమవుతోంది. ఈ సందర్భంగా హీరో శివ కందుకూరి, హీరోయిన్ తేజు అశ్విని, దర్శకుడు ప్రమోద్ హర్ష ప్రేక్షకులతో కలిసి చిత్రాన్ని వీక్షించారు అనంతరం ప్రేక్షకులను నేరుగా కలుసుకొని ధన్యవాదాలు తెలియజేశారు. తెలుగు ప్రేక్షకులు కంటెంట్ ఉన్న చిత్రాన్ని తప్పనిసరిగా ఆదరిస్తారనడానికి తమ చిత్రమే నిదర్శనం అని హీరో శివ కందుకూరి విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. గత శుక్రవారం విడుదలైన ఈ సినిమాకు ప్రేక్షకుల నుండి అద్భుతమైన స్పందన లభిస్తోందని హీరో శివ కందుకూరి హర్షం వ్యక్తం చేశారు. విజయవాడ నుండి తమకు చాలా మెసేజ్లు వచ్చాయని, ఇక్కడి ప్రేక్షకులు సినిమాను బాగా ఎంజాయ్ చేస్తున్నారని తెలిసి స్వయంగా కృతజ్ఞతలు చెప్పడానికి వచ్చామని ఆయన తెలిపారు. హైదరాబాద్‌లోని థియేటర్లలో ప్రేక్షకులతో గడిపిన సమయంలో చాలా మంది ఫ్యామిలీ ఆడియన్స్, ముఖ్యంగా మధ్యవయస్కులు భావోద్వేగానికి గురయ్యారని శివ తెలిపారు. ఒక సినిమా మేకర్‌కు ప్రేక్షకుల ఆదరణే అతిపెద్ద బహుమతి అని, ఆంధ్ర, తెలంగాణాలోని ప్రేక్షకులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. సినిమా నచ్చితే మీ కుటుంబ సభ్యులకు, స్నేహితులకు చెప్పాలని, అలాగే ఏవైనాలోపాలున్నా తమకు మెసేజ్ ద్వారా తెలియజేయాలని, అది తమకు నేర్చుకునే అవకాశం ఇస్తుందని పేర్కొన్నారు. మధ్య తరగతి జీవితాల నేపథ్యంలో సాగే ఈ చిత్రం ఫ్యామిలీ ఆడియన్స్‌ను ఆకట్టుకుంటోందన్నారు. అనంతరం హీరోయిన్ తేజు అశ్విని మాట్లాడుతూ తాను విజయవాడ వాసిని అని చెప్పారు. విజయవాడ ప్రేక్షకులను నేరుగా కలిసి చిత్రాన్ని విజయవంతం చేసినందుకు కృతజ్ఞతలు తెలియజేసేందుకు థియేటర్కు రావడం జరిగిందన్నారు. చిత్రంలో అన్ని అంశాలు ఉన్నాయని యువతకు ఈ చిత్రం కచ్చితంగా నచ్చుతుందని తెలియజేశారు. తండ్రి కొడుకుల మధ్య భావోద్వేగా సన్నివేశాలు అందరి కళ్ళలో కన్నీళ్లు తెప్పిస్తున్నాయని చెప్పారు. అనంతరం చిత్ర దర్శకుడు హర్ష ప్రమోద్ మాట్లాడుతూ చిత్రం విడుదలైన అన్ని కేంద్రాలలో విజయవంతంగా ప్రదర్శితమవుతుందని తెలిపారు. ఈ చిత్రంలో ప్రేమ సన్నివేశాలతో పాటు తండ్రీ కొడుకుల మధ్య వచ్చే సన్నివేశాలు నిజ జీవితానికి దగ్గరగా ఉంటాయని తెలిపారు. సినిమాను ప్రతి తెలుగు ప్రేక్షకుడు కచ్చితంగా వీక్షించాలని అన్నారు.

# రావెళ్ల ఉదయ్ కుమార్ కు మంత్రి రవీంద్ర, ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ సన్మానం



**చల్లపల్లి మేజర్ న్యూస్:** సమాజ సేవ ద్వారా డాక్టరేట్ పొందటం ఔదార్యానికి తగిన గుర్తింపు అని రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. ఆదివారం రాత్రి చల్లపల్లిలోని సీఆర్ వికాస కేంద్రంలో రావెళ్ల యువసేన ఆధ్వర్యంలో ఉదయ్ కుమార్ కు సన్మాన సభ జరిగింది. ఉదయ్ కుమార్ ఇటీవల అమెరికా గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ వారిచే సామాజిక సేవలో గౌరవ డాక్టరేట్ అందుకున్న ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథి మంత్రి కొల్లు రవీంద్ర, విశిష్ట అతిథి అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కొనకళ్ళ జగన్నాధరావు (బుల్లయ్య), నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ విచ్చేసి రావెళ్ల ఫౌండేషన్ చైర్మన్ రావెళ్ల ఉదయ్ కుమార్-సుధాబిందు దంపతులను భారీ గజమాలతో ఘనంగా సత్కరించారు. తండ్రి సేవతో స్ఫూర్తి పొంది, 2004 నుంచి సమాజ సేవ చేస్తున్న రావెళ్ల ఉదయ్ కుమార్, రావెళ్ల ప్రవీణ్ కుమార్ లను అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి రవీంద్ర మాట్లాడుతూ తండ్రి స్ఫూర్తితో సమాజానికి సేవ చేస్తున్న రావెళ్ల ఉదయ్ కుమార్ ను అభినందించారు. ప్రకృతి విపత్తు వరదల సమయంలో లంక గ్రామాల బాధితులకు ఉదయ్ చేసిన సహాయ కార్యక్రమాలకు తాను కూడా హాజరైనట్లు తెలిపారు. ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ సేవా కార్యక్రమాలతో డాక్టరేట్ అందుకోవటం నియోజకవర్గానికి గర్వకారణం అన్నారు. 2004 నుంచి రావెళ్ల సేవా సమితి ద్వారా మంగళాపురం గ్రామంలో పేద విద్యార్థులకు సహాయం, జడ్పీ హైస్కూలుకు క్రీడా పరికరాలు సమకూర్చటంతో పాటు, ప్రతి ఏటా గ్రామంలో విద్యా అభివృద్ధికి అనేక సేవలు, సహాయ కార్యక్రమాలు చేస్తున్నారని తెలిపారు. తండ్రి స్ఫూర్తితో ఉదయ్ చేస్తున్న సేవ ఆదర్శనీయం అన్నారు. స్వగ్రామంతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా పేదలకు విద్య, వైద్య ఖర్చులకు సహాయం, ఈ ప్రాంతంలో అగ్ని ప్రమాద బాధితులకు సహాయం అందిస్తున్న ఉదయ్ కుమార్ ప్రశంసనీయులు అన్నారు. నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ మాట్లాడుతూ రావెళ్ల ఫౌండేషన్ ద్వారా ఉదయ్ కుమార్ విస్తృత సమాజ సేవ ద్వారా అమెరికా యూనివర్సిటీ డాక్టరేట్ అందుకోవటం వారి సేవలకు లభించిన గుర్తింపు అన్నారు. కృష్ణా నదికి భారీ వరదలు వచ్చిన సమయంలో ఉదయ్ కుమార్ తమ ఫౌండేషన్ ద్వారా నియోజకవర్గంలోని వరద బాధితులకు తమవంతు సహాయం అందచేశారని తెలిపారు. ఉదయ్ కుమార్ అమెరికా యూనివర్సిటీ ద్వారా డాక్టరేట్ అందుకోవటం అభినందనీయం అన్నారు. అతిథులు, వక్తలు ఉదయ్ కుమార్ సేవలు ప్రశంసించి, డాక్టరేట్ అందుకున్న సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. రావెళ్ల సేవా సొసైటీ అధ్యక్షులు, చల్లపల్లి డీసీ చైర్మన్ నిడమానూరు దిలీప్ కుమార్ పర్యవేక్షణలో రావెళ్ల సేవా సొసైటీ ప్రధాన కార్యదర్శి రావెళ్ల విజయ్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో టీడీపీ నియోజకవర్గ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు, ఏఎంసీ చైర్మన్లు కొల్లూరి వెంకటేశ్వరరావు, తోట కనకదుర్గ, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్, మచిలీపట్టణం మాజీ మునిసిపల్ చైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్, టీడీపీ సీనియర్ నాయకులు తాతినేని చినపూర్ణ, ఏపీపీ కర్రా సుధాకర్, జడ్పీటీసీ రాజులపాటి కళ్యాణి, స్టేట్ కార్పొరేషన్ల డైరెక్టర్లు పైడిపాముల కృష్ణకుమారి, బోలెం నాగమణి, పైడిపాముల స్వప్న, నియోజకవర్గ టీడీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, జనసేన నాయకులు, రావెళ్ల కృష్ణ అభిమానులు, రావెళ్ల సేవా సమితి సభ్యులు, టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# తాడంకి రామాలయానికి రూ.3.61లక్షల విరాళం



**పమిడిముక్కల మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని తాడంకి గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవాలయ ప్రతిష్ఠ మహోత్సవాలు ఫిబ్రవరి 24, 25,26 తేదీలలో వైభవంగా జరగనున్నాయి. ఈ నేపథ్యంలో సోమవారం ఉదయం ఆలయ ప్రాంగణానికి విచ్చేసిన పామర్రు మాజీ ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ ప్రతిష్ఠ మహోత్సవాల ప్రచార కరపత్రాలు, గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆలయ నవనిర్మాణానికి పి ఏసిఎస్ మాజీ చైర్మన్, గ్రామానికి చెందిన బొర్రా వీరవెంకట రామ్మోహనరావు (చిన్నబాబు) ఆధ్వర్యంలో విరాళాలు 3,61,579 రూపాయలను మాజీ ఎమ్మెల్యే అనిల్ కుమార్ చేతుల మీదుగా ఆలయ కమిటీ ప్రతినిధులకు అందజేశారు. దాతలుగా సహకరించిన వారిలో బొర్రా వీరవెంకట రామ్మోహనరావు(చిన్నబాబు) 2,25,999 రూపాయలు, ఈడే వెంకట సత్యనారాయణ 1,00,116 రూపాయలు, జిల్లా పరిషత్ హై స్కూల్ రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు కోకా మాధవరావు 10,116 రూపాయలు, కాగిత సుబ్బారావు, (దావోజిపాలెం) 10,116 రూపాయలు, ఈడే జంగమయ్య (కానూరు) 10,116 రూపాయలు, పరిమికాయల విజయలక్ష్మి (పటమట)5, 116 రూపాయలు వంతున స్వామివారి సేవకు విరాళాలు అందజేశారు. ఈ సందర్భంగా కైలే అనిల్ కుమార్ మాట్లాడుతూ గ్రామ జీవనానికి దేవాలయాలు ఆధ్యాత్మిక బలాన్ని అందిస్తాయన్నారు. ఇలాంటి ప్రతిష్ఠ మహోత్సవాలు మన సంప్రదాయాలను గుర్తు చేస్తూ, తరతరాలకు విలువలను అందించే వేదికలుగా నిలుస్తాయని ఆయన పేర్కొన్నారు. గ్రామ ప్రజల ఐక్యతతో స్వచ్ఛందంగా విరాళాలు సేకరించుకుని నిర్వహించే ఈ కార్యక్రమాలు ఇతరులకు ఆదర్శంగా నిలుస్తాయన్నారు. ప్రతిష్ఠ మహోత్సవాలు విజయవంతంగా జరగాలని ఆకాంక్షిస్తూ, ఆలయ కార్యకలాపాలకు తన మద్దతు కొనసాగుతుందని అనిల్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం ప్రతినిధులు డాక్టర్ జంపాన పూర్ణిమ, రాజులపాటి రామచంద్రరావు, జంపాన కొండలరావు, జంపాన శ్రీనివాస్ గౌడ్ లతో పాటు పమిడిముక్కల మండల వైఎస్ఆర్సిపి అధ్యక్షులు యలమంచిలి గణేష్, ఆలయ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.




## మార్కెట్లోకి కొత్త హార్పిక్ బాత్రూం అల్ట్రా క్లీనర్

**విజయవాడ మేజర్ న్యూస్ :** భారతదేశంలో నంబర్ వన్ టాయ్ లెట్, బాత్రూం క్లీనర్, 100 మిలియన్ల కంటే ఎక్కువ కుటుంబాలు విశ్వసించిన ఇంటి పరిశుభ్రత పరిష్కారాల్లో మార్గదర్శకత్వం వహించిన హార్పిక్, తమ అత్యంత ఆధునిక బాత్రూం క్లీనింగ్ ఆవిష్కరణ కొత్త హార్పిక్ బాత్రూం అల్ట్రా క్లీనర్ ఆరంభాన్ని ప్రకటించింది. ఒక దశాబ్దంలో బాత్రూంను పరిశుభ్రం చేసే శ్రేణిలో హార్పిక్ అతి పెద్ద ఆవిష్కరణను ఇది సూచించింది. కొత్త అల్ట్రా క్లీన్ బాత్రూంను అందించడానికి అత్యంత ప్రబలంగా ఉండే బాత్రూం మరకలు, కఠినమైన మరకలను తొలగించడానికి ఈ ఉత్పత్తి రూపొందించబడింది. బాలీవుడ్ సినిమాల నిర్మాత రోహిత్ షెట్టీ బ్రాండ్ అంబాసిడర్ గా ఈ కాంపైన్‌లో చేరారు. శక్తివంతమైన, ఆత్మవిశ్వాసంతో కూడిన మరకలను తొలగించే ఉత్పత్తి వాగ్దానానికి రోహిత్ షెట్టీ మరింత శక్తిని చేకూర్చారని రెకిట్ హైజీన్ దక్షిణాసియా మార్కెటింగ్ డైరెక్టర్ గౌతమ్ రిషి పేర్కొన్నారు.

## కోల్గేట్ టోటల్ ప్రచారకర్తగా రాహుల్ ద్రవిడ్




**విజయవాడ మేజర్ న్యూస్ :** నోటి సం రక్షణ విభాగంలో కోల్గేట్-పామోలివ్ (ఇండియా) లిమి టెడ్ ఒక కీలకమైన అడుగువేసింది. క్రికె ట్ దిగ్గజం రాహుల్ ద్రవిడ్‌ను తమ 'కోల్గేట్ టోటల్' బ్రాండ్ కొత్త అంబాసిడర్‌గా నియమించింది. ఈ భాగ స్వామ్యం నోటి ఆరోగ్యం పట్ల ఉన్న పాత ఆలోచనలను మారుస్తోంది. నో టిని కేవలం శుభ్రంగా ఉంచుకోవడం మాత్రమే కాకుండా, అది మన దైనం దిన పనితీరులో ఒక ముఖ్యమైన భాగమని ఈ ప్రచారం ద్వారా చెబుతు న్నారు. మైదానంలో అత్యుత్తమ ప్రదర్శన కనబరచడానికి శారీరక దృఢత్వం తో పాటు నోటి ఆరోగ్యం కూడా అంతే ముఖ్యమని రాహుల్ ద్రవిడ్ ద్వారా కోల్గేట్ వివరిస్తోంది. ఇది కేవలం ఒక అలవాటుగా కాకుండా, ప్రతిరోజూ పాటించాల్సిన ఒక క్రమశిక్షణగా దీనిని ప్రమోట్ చేస్తున్నారు. కోల్గేట్ టోటల్ బ్రాండ్ అంబాసిడర్ రాహుల్ ద్రవిడ్ మాట్లాడుతూ.. 'క్రీడల్లో అత్యుత్తమ ప్రదర్శన ఇవ్వాలంటే ప్రతి చిన్న విషయం చాలా ముఖ్యం. అందులో నోటి ఆరోగ్యం ఒకటి. ఇది ఎంత ముఖ్యమైనదంటే.. ప్రపంచవ్యాప్తంగా ఉన్న జట్లు, హానీస్టిక్ వంటి కోచ్‌లు ఇప్పుడు తమ క్రీడాకారులకు దంత పరీక్షలను తప్పనిసరి చేస్తున్నారు. అక్కడే కోల్గేట్ టోటల్ నాకు తోడుగా నిలుస్తుంది. ఇది 8 రకాల దంత సమస్యలను రాకుండా అడ్డుకుంటుంది. తద్వారా మన పనితీరు మెరుగుపడటానికి ముందస్తు శక్తిని అందిస్తుంది' అని తెలిపారు.

## విద్యాంజలి 2.0 పథకం అమలుపై సమీక్ష



**పెదపారుపూడి మేజర్ న్యూస్:** పాఠశాలలలో విద్య, మౌలిక సదుపాయాల కల్పనలో సమాజ భాగస్వామ్యాన్ని పెంపొందించే ఉద్దేశంతో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం విద్యాంజలి 2.0 అనే కార్యక్రమాన్ని ప్రభుత్వ పాఠశాలలో ప్రారంభించింది. ఈ కార్యక్రమం పై మండల కేంద్రమైన పెదపారుపూ డిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు -1,2 బి.శ్రీనివాస్, వి. సురేష్, స్థానిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగమల్లేశ్వరరావు లతో పాటు మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానో పాధ్యాయులు, సిఆర్ఎంటిలు పాల్గొన్నారు. ఈ సమావేశంలో సమాజ భాగ స్వామ్యాన్ని ఏ విధంగా స్వీకరించాలి, ప్రజలలో ఈ విషయంపై అవగాహన కల్పించి వారి సహకారాన్ని ఏ విధంగా తీసుకోవాలని అంశాలపై చర్చించారు.

## మనిషికింత సాయం మానవత్వానికి నిదర్శనం

### స్టార్ విద్యా సంస్థల అధినేత శ్రీరామ్



**మచిలీపట్నం మేజర్ న్యూస్** : రైస్ డైవ్ ఫర్ రిపబ్లిక్ సందర్భంగా పక్షికింత ధాన్యం, పశువుకింత గ్రాసం మనిషికింత సాయం మానవత్వానికి నిదర్శనం, ఇదే కదా జీవితానికి పరమార్థం! అని స్టార్ విద్యాసం స్థల అధినేత శ్రీరామ్ అన్నారు. మానవ సేవే మాధవ సేవ అనే నినాదంతో స్టార్ విద్యాసంస్థల వారు సోమవారం ఈ కార్యక్రమాన్ని వైభవోపేతంగా నిర్వహించారు. స్టార్ విద్యా సంస్థల విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యా యేతర సిబ్బంది, తల్లిదండ్రులు రెట్టించిన ఉత్సాహంతో వారి శక్తి కొలది డొనేట్ చేయడం అభినందనీయమని శ్రీరామ్ అన్నారు.2500 కేజీల బియ్యం, 150 కేజీల కందిపప్పు, 150 లీటర్ల నూనెను వివిధ సంస్థలకు డొనే షన్‌గా అందజేయడం ఆనందదాయకంగా ఉందన్నారు.శ్రీరామ్ మానవతా వాదులందరినీ ప్రశంసించి మున్ముందు ఇలాంటి కార్యక్రమాలు అశేషంగా చేపట్టాలని కోరారు. డొనేట్ చేసిన ప్రతి ఒక్కరికీ స్టార్ విద్యాసంస్థల తరుపున ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. రాష్ట్ర మైనారిటీ కార్పొరేషన్ డైరెక్టర్ హసీం బేగ్ మచిలీపట్నం టీడీపీ అధ్యక్షులులోగిశెట్టి వెంకటస్వామి, వార్డు ఇన్చార్జి కోటి బిజెపి రాష్ట్ర మత్స్య శాఖ సెల్ కన్వీనర్ బొమ్మిడి గణేష్, శాస్త్రి చేతుల మీదుగా ఎవెలిన్ ప్రాజెక్ట్ ఫర్ గర్ల్స్, స్నేహాలయ వృద్ధాశ్రమం, అన్నపూర్ణ వృద్ధాశ్రమం, మదరస సంస్థలకు సేకరించిన బియ్యం, కందిపప్పు నూనె అందజేశారు. స్టార్ విద్యా సంస్థల డైరెక్టర్ అయ్యప్ప స్వామి, స్టార్ విద్యాసంస్థల ప్రిన్సిపాల్స్, స్టార్ విద్యాసంస్థల సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఈవీఎం గోడౌన్ తనిఖీ చేసిన కలెక్టర్ డీకే బాలాజీ



**మచిలీపట్నం మేజర్ న్యూస్** : సాధారణ తనిఖీల్లో భాగంగా సోమవారం కలెక్టరేట్ ప్రాంగణంలో ఉన్న ఈవీఎం గోడౌను జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ తనిఖీ చేసి గోడౌనుకు ఉన్న సీలును, అక్కడ ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ను పరిశీలించి రిజిస్టర్‌లో సంతకం చేశారు.అక్కడ విధులు నిర్వహిస్తున్న సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సూచించారు.ఈ తనిఖీల్లో కలెక్టరేట్ ఎలక్షన్ సెల్ సిబ్బంది కలెక్టర్ వెంట ఉన్నారు.

## విలేజ్ హెల్త్ క్లినిక్ నిర్మాణానికి ఆరు సెంట్ల స్థలం వితరణ



**పమిడిముక్కల మేజర్ న్యూస్** : మండల పరిధిలోని మర్రివాడ గ్రామంలో విలేజ్ హెల్త్ క్లినిక్ నిర్మాణానికై దాతలు ముందుకు వచ్చి స్వచ్ఛందంగా ఆరు సెంట్ల స్థలాన్ని అందజేశారు. గ్రామానికి చెందిన జొన్నవిత్తుల సత్యనారాయణ కుటుంబ సభ్యులు స్వచ్ఛందంగా స్థలాన్ని అందించారు. జొన్నవిత్తుల శ్రీరాములు జ్ఞాపకార్థం ఆయన కుమారుడు, గుంటూరు హిందూ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ తన దాతృత్వంతో కుటుంబ సభ్యుల సహకారంతో ముందుకు రావడం పట్ల పలువురు ఆ కుటుంబ సభ్యులను అభినందించారు. సోమవారం ఈ మేరకు గ్రామ కార్యదర్శి జి.స్మైలీ కి స్థలానికి సంబంధించిన పత్రాలను దాత సత్యనారాయణ అందించారు. గ్రామస్తులు దాత కుటుంబానికి చెందిన జొన్నవిత్తుల శ్రీరామచంద్ర దుర్గాప్రసాద్, అలాగే తమ గ్రామానికి విలేజ్ క్లినిక్ మంజూరు చేయించిన పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజాకు గ్రామ సర్పంచ్ ఒంపుగడల ఫ్రాన్సిస్, గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు యార్లగడ్డ రాజేంద్రప్రసాద్, పలువురు గ్రామస్తులు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

## ఉల్లిపాలెంలో జూద స్థావరంపై పోలీసుల దాడి



**కోడూరు మేజర్ న్యూస్** : కోడూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని ఉల్లిపాలెం గ్రామంలో జూదం జరుగుతుందన్న సమాచారంతో కోడూరు ఎస్ ఐ కే చాణిక్య తన సిబ్బందితో కలిసి జూద స్థావరంపై దాడి చేశారు జూదం ఆడుతున్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద ఉన్న రూ. 1,070 నగదు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు కోడూరు ఎస్ ఐ చాణిక్య తెలిపారు ఆ సాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# మహిళలు, బాలికల రక్షణే ధ్యేయం

**రక్షణ చట్టాలు, మాదక ద్రవ్యాలపై అవగాహన కల్పిస్తున్న కృష్ణాజిల్లా పోలీసులు**







**మచిలీపట్నం మేజర్ న్యూస్** : మహిళా పోలీస్ స్టేషన్ సిబ్బంది, శక్తి టీం, ఈగల్ టీం సభ్యుల ఆధ్వర్యంలో మచిలీపట్నంలో గల విజయానంద డిగ్రీ కాలేజీలో విద్యార్థినీ విద్యార్థులకు మాదక ద్రవ్యాల వ్యసనం, సైబర్ క్రైమ్, పోక్సో చట్టం, శక్తి యాప్ యొక్క ఆవశ్యకత, ట్రాఫిక్ నిబంధనలు వంటి అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది.మాదక ద్రవ్యాల వలన శారీరక, మానసిక, సామాజికంగా కలిగే తీవ్రమైన దుష్ప్రభావాల గురించి అవగాహన కల్పించబడింది. అదనంగా సురక్షితమైన ఇంటర్నెట్ వినియోగం, అనుమానాస్పద లింకులు, ఫేక్ అకౌంట్లు, ఆన్‌లైన్ మోసాల నుండి జాగ్రత్తలు తీసుకోవడం వంటి విషయాలు తెలియజేశారు. పిల్లల రక్షణ కోసం అమలులో ఉన్న పోక్సో చట్టంలోని ముఖ్య నిబంధనలు, చట్టపరమైన రక్షణలు, సహాయ మార్గాల గురించి కూడా విద్యార్థులకు తెలియజేయబ డింది. ప్రతి ఒక్కరు శక్తి యాప్పు కలిగి ఉండాలని దాని యొక్క వినియోగం, ఆవశ్యకతల గురించి విద్యార్థిని విద్యార్థులకు తెలియజేయడం జరిగినది. రహదారి భద్రత నియమాలు పాటించడం వల్ల జరిగే ప్రమాదాలను నివారించవచ్చని తెలియజేయడం జరిగినది. కార్యక్రమం మొత్తం సమయంలో విద్యార్థులు ఆసక్తిగా పాల్గొని ప్రశ్నలు అడిగి తమ సందేహాలను నివృత్తి చేసుకోవడంతో, ఈ అవగాహన కార్యక్రమం వారి భద్రత, బాధ్యత, చట్టపరమైన అవగాహనను పెంపొందించే దిశగా ఎంతో ఉపయోగకరంగా నిలిచింది.

# ఉద్యోగుల సంఘాల జిల్లా జేపీసీ పునర్వ్యవస్థీకరిద్దాం..






**జేపీసీ సహకారంతో ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి**

**ఏపీ ఎన్జీ జీవో జిల్లా అధ్యక్షుడు డి. సత్యనారాయణరెడ్డి**

**విజయవాడ, ఫిబ్రవరి 23, మేజర్ న్యూస్** : ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్ల ఐక్య కార్యాచరణ కమిటీ (జెఎసి)ని పునర్వ్యవస్థీకరించుకోవడం ద్వారా ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి మరింత కృషి చేయాల్సిన అవసరం ఉందని ఏపి ఎన్జి జీవో జిల్లా అధ్యక్షుడు డి. సత్యనారాయణరెడ్డి అన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్ల ఐక్య కార్యాచరణ కమిటీ (జెఎసి)లో అనుబంధ సంఘాలైన వివిధ ప్రభుత్వ శాఖల ఉద్యోగ సంఘాల నాయకులతో సోమవారం గాంధీనగర్లోని ఏపి ఎన్జివో హోమ్ నందు ఎన్విజివో జిల్లా అధ్యక్షులు డి. సత్యనారాయణరెడ్డి ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడంలో ఏపి ఎన్ జి జి ఓ సంఘానికి ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్ల ఐకాస సహాకారం ఎంతో అవసరమన్నారు. అత్యంత కీలకమైన ఉద్యోగ సంఘాల జెఎసి గత ఐదు సంవత్సరాలుగా నిర్వీర్యమైనదన్నారు. జెఎసిని పునర్వ్యవస్థీకరించి ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడానికి కృషి చేద్దామన్నారు. సమర్థవంతమైన నాయకుడు ఏపి ఎన్జజివో రాష్ట్ర అధ్యక్షులు ఎ విద్యాసాగర్ ఏపి జెఎసి రాష్ట్ర చైర్మన్ గా ఎన్నికైన వెంటనే రాష్ట్రంలోని అన్ని జిల్లాలు తాలూకాలలో జెఎసిని పునర్వ్యవస్థీకరించి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడంతో జే ఏ సి మరింత పటిష్టమైందని అన్నారు . విద్యాసాగర్ అడుగుజాడలలో ఎన్టీఆర్ జిల్లా జెఎసిని పునర్వ్యవస్థీకరించేందుకు నూతన కమిటీని నియమించుకుని కార్యచరణ ప్రణాళికను రూపొందించుకునేందుకు ఆలోచన చేస్తున్నామన్నారు. వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన ఉద్యోగ సంఘాల జిల్లా తాలుకా స్థాయి నాయకులు జెఎసి గొడుగు కిందకు చేరుకుని సమైక్యంగా ఉండాల్సిన సమయం అసన్నమైనందన్నారు. ఉద్యోగులకు సంబంధించి ప్రభుత్వం నవంబరులో ఆరు డిమాండ్లపై హామీ ఇవ్వడం జరిగిందని.. వీటిలో అయిదు డిమాండ్లకు సంబంధించిన ఉత్తర్వులు వెలువడటం జరిగిందన్నారు. సిపిఎస్ విధానంలో ఉన్న ఉద్యోగులను నిబంధనల ప్రకారం ఓ పి ఎస్ లోకి తీసుకురావాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలు, గురుకుల పాఠశాల ఉద్యోగులకు కూడా 62 సంవత్సరాలకు పదవి విరమణ చేసే అవకాశాన్ని కల్పించాలని రాష్ట్ర సంఘం ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకువస్తుందన్నారు. జిల్లా కార్యదర్శి పి. రమేష్ మాట్లాడుతూ ఉద్యోగ సంఘాలు ఐక్యతగా ఉంటేనే సమస్యలు పరిష్కారానికి మార్గం సుగమం అవుతుందన్నారు.

ఏపిఎన్జివో అసోసియేషన్ రాష్ట్ర నాయకులు ఎ. విద్య సాగర్ సారథ్యంలో రాష్ట్ర సంఘం ఉద్యోగుల సమస్యలను పరిష్కారానికి అడుగులు ముందుకు వేస్తుందన్నారు. అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు సంక్షేమ పథకాలను వర్తింపు గత ప్రభుత్వంలో పెన్షనర్లకు జరిగిన అన్యాయాన్ని చక్కదిద్దడం వార్డు సచివాలయ ఉద్యోగులకు నోషనల్ ఇంక్రిమెంట్లు, ప్రమోషన్ల విషయంలో జరుగుతున్న నష్టాన్ని భర్తీ చేయడం చర్యలు తీసుకుంటుందన్నారు. జిల్లా తాలూకా యూనిట్ల జెఎసి కార్యవర్గాన్ని పటిష్ట పరచుకోవడం ద్వారా ఉద్యోగుల డిమాండ్లను పరిష్కరించుకుందామని అన్నారు. సమావేశంలో ఏపీ ఎన్ జి జి ఒ సిటి అధ్యక్షులు సివిఆర్ ప్రసాద్ కే శ్రీనివాసరావు (యుటిఎఫ్) జే రాజేంద్రప్రసాద్ (పంచాయతీరాజ్) ఎం రాజు బాబు (ట్రాన్స్పోర్ట్) సిహెచ్ రామకృష్ణ (ఆర్టిసి) డి రవీంద్ర ప్రసాద్ (ఏపీటీఎఫ్) సిహెచ్ సాయి కిషోర్ (ఇరిగేషన్) క్షమా బేగం (ఏపీ నర్సింగ్) వి సాయిరాం (నాలుగోవ తరగతి ఉద్యోగుల సంఘం) డి శ్రీను (డి పి ఆర్ టి యు) జిఎ ప్రసాద్ (ఎస్టియు) జి రత్నకుమార్ (జీఎస్టీ) జి అజయ్ కుమార్ (విఎంసి) నయీమ్ అహ్మద్ (ఎపిటిఎఫ్) వివిధ శాఖల ఉద్యోగ సంఘ నాయకులు ఏపీ ఎన్జీవో జిల్లా నగర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# అంగన్వాడీలకు జీతాలు పెంచాలి




**మైలవరం, మేజర్ న్యూస్** : రాష్ట్ర బడ్జెట్ సమావేశాలలో అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ జీతాలు పెంచాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ నేటి నుండి రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు సి హెచ్ సుధాకర్, జిల్లా కార్యదర్శి ఎం మహేష్,మాట్లాడుతూ అంగన్వాడి లతో రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం, వెట్టి చాకిరీ చేయిస్తున్నారని,గత పది సంవత్సరాలుగా వేతనాలు పెంచిన పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే పని భారాన్ని తగ్గించి, వేతనాలు పెంచుతామని హామీ ఇచ్చిందని, కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పని భారం బాగా పెరిగిందని, ప్రభుత్వం ఇచ్చిన ఫోన్స్ పనిచేసే పరిస్థితి లేదని, కొత్తగా ప్రవేశపెట్టిన యాప్స్ పనిచేయక రాత్రి 12 గంటల వరకు ఆందోళన చెందుతూ పనిచేయాల్సిన పరిస్థితి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు.వేతనాలు పెంపుపై స్పష్టత ఇవ్వకుంటే మార్చి రెండవ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా మహాధర్నా కార్యక్రమం చేపట్టి చలో అసెంబ్లీ కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్ట్ అధ్యక్ష, కార్యదర్శులు సి.హెచ్.శారద, ఆర్.ఆర్.పుష్ప, కార్యకర్తలు, మాణిక్యం, బుల్లెమ్మ, నిర్మల, కుమారి, లలిత, సరోజిని, ఉష పలువురు పాల్గొన్నారు.

# సమస్యను పరిష్కరించడంలో అర్జీదారుని సంతృప్తే లక్ష్యం



## స్పష్టతతో అర్జీలకు శాశ్వత పరిష్కారం చూపండి..

### జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ

**విజయవాడ, మేజర్ న్యూస్ :** ప్రజల నుండి స్వీకరించిన అర్జీలు పరిష్కరించడంలో అర్జీదారుని సంతృప్తే లక్ష్యంగా స్పష్టతతో పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసెల్ సిస్టం, పీజీఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా సోమవారం కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియ, డీఆర్వో ఎం లక్ష్మీశ నరసింహంతో కలిసి అర్జీదారుల నుండి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుంచి స్వీకరించిన ప్రతీ అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి నిర్దేశించిన గడువులోగా పరిష్కరించాల్సిందేనన్నారు. నిబంధనలను పాటిస్తూ అర్జీదారుడు సంతృప్తి చెందేలా సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. సమస్యకు సంబంధించిన శాఖ జిల్లా స్థాయి అధికారి ప్రత్యేక దృష్టి సారించి సమస్యకు స్పష్టతతో కూడిన పరిష్కారం చూపాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటుందన్నారు. అర్జీదారులు సంతృప్తి చెందేలా పారదర్శకంగా పరిష్కారం ఉండాలని, గడువుతీరిన అర్జీలు ఏ స్థాయిలోను పెండింగ్ ఉండ రాదన్నారు. సంతృప్తి కరంగా పరిష్కారం చూపితే ప్రభుత్వ ఆశయం నెరవేరుతుందనే సందేశం ప్రతి అధికారి దృష్టిలో ఉండాలన్నారు.

జిల్లాస్థాయి అధికా రులు క్షేత్రస్థాయి అధికారులతో సమన్వయం చేసుకొని అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టిపెట్టాలన్నారు. తమ సమస్యలు పరిష్కారం అవుతాయనే నమ్మకం తో అర్జీదారులు వినతులను సమర్పిస్తారని, ఆయా అర్జీలకు సకాలంలో పరిష్కారం చూపాల్సిన భాధ్యత అధికారులపై ఉందని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ అన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో మొత్తం 104 అర్జీలు అందగా.. వీటిలో పోలీస్– 24, మున్సిపల్ శాఖకు సంబంధించి – 20 పంచాయతీరాజ్– 20, రూరల్ డెవలప్మెంట్ –7, హెల్త్ –5 విద్య– 3, మార్కెటింగ్–3, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్ –3, వ్యవసాయం– 2, డ్రామా –2, రోడ్ అండ్ బిల్డింగ్స్ –2, సాంకేతిక విద్య– 2 పౌర సరఫరాలు, ఏపీ సిపిడిసిఎల్, బీసీ కార్పొరేషన్, విభిన్న ప్రతిభావంతులు, ఉపాధి, కార్మిక, ఐసిడిఎస్, సోషల్ వెల్ఫేర్, మైన్స్, ఆర్డబ్ల్యూఎస్, సర్వేలకు సంబంధించి ఒక్కొక్క అర్జీ స్వీకరించడం జరిగిందని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ తెలిపారు.

# "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంలో "81" ఫిర్యాదులు

**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** ప్రజాసమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రతి సోమవారం ఉదయం 10.00 నుంచి 13.00 గంటల వరకు ఎన్.టి.ఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ కార్యాలయంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమం నిర్వహించారు. సోమవారం పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఆదేశాల మేరకు డీసీపీ ఎ.బి.టి.ఎస్. ఉదయారాణి కార్యక్రమాన్ని నిర్వహించారు.





బాధితుల నుండి మొత్తం 81 ఫిర్యాదులు స్వీకరించి, ప్రత్యక్షంగా మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. **ఫిర్యాదుల వివరాలు:** భూ / ఆస్తి వివాదాలు, నగదు లావాదేవీలు 48, భార్యాభర్తలు, కుటుంబ కలహాలు 08, వివిధ మోసాలు 02, మహిళా సంబంధిత నేరాలు 04, దొంగతనాలు 03, ఇతర వివిధ సమస్యలు 16. ఈ కార్యక్రమంలో ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొని ఫిర్యాదుల పరిష్కారానికి సహకరించారు.

# సానుకూలంగా సకాలంలో అర్జీలు పరిష్కరించాలి



**కృష్ణాజిల్లా స్టాఫ్ రిపోర్టర్ మేజర్ న్యూస్ :** ప్రజల నుండి అందే మీకోసం అర్జీల పట్ల అత్యధిక ప్రాధాన్యత నిచ్చి సానుకూలంగా సకాలంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం నగరంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, సంయుక్త కలెక్టర్ ఎం నవీన్, డిఆర్ఓ చంద్రశేఖర రావు, కె ఆర్ ఆర్ సి ఎస్ డి సి శ్రీదేవి, డీఎస్పీ శ్రీనివాసరావు లతో కలిసి తొలుత ఉద్యోగుల గ్రీవెన్స్ డే నిర్వహించి వివిధ ప్రభుత్వ శాఖల ఉద్యోగుల నుండి అర్జీలు స్వీకరించారు. వాటిని సంబంధిత అధికారులు సకాలంలో పరిష్కరించాలని సూచించారు. అనంతరం ప్రజా సమస్యల పరిష్కార వేదిక. మీకోసం కార్యక్రమం నిర్వహించి వివిధ ప్రాంతాల ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఆ ప్రకారం కలెక్టరేట్లో ఉద్యోగులకు సంబంధించి 25 అర్జీలు అందగా, ప్రజల నుండి మొత్తం 112 అర్జీలు అందాయి.అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ మండల స్థాయిలో ఎవరైనా అధికారులు సరిగా పనితీరు కనబరచకపోతే అటువంటి వారిని ప్రతి సోమవారం మధ్యాహ్నం తన వద్దకు తీసుకొని రావాలని జిల్లా అధికారులకు సూచించారు. జనాభా లెక్కల సేకరణ ఏప్రిల్ నెలలో ప్రారంభం కానున్న దృష్ట్యా జిల్లా అధికార యంత్రాంగం మొత్తం అత్యధిక ప్రాధాన్యతతో ఆ ప్రక్రియ చేయవలసి ఉంటుందని, ముఖ్యంగా ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లుగా నియమించిన సిబ్బంది ఎవరికి ఎటువంటి మినహాయింపు ఉండదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి, మున్సిపల్ కమిషనర్లు ప్రత్యేక శ్రద్ధ వహించి ఇంటింటి జాబితా సేకరణ చేపట్టవలసి ఉంటుందన్నారు. ఇంకా ఒక నెల ఉన్నందున ఏ ఇంటికైనా నంబర్లు కేటాయించకపోతే వెంటనే ఆ ఇంటికి సంబంధించి అసెస్మెంట్ తయారు చేసి నంబర్లు కేటాయించాలన్నారు. ఇంకా క్లెయిమ్ చేయని బ్యాంకు ఖాతాలకు సంబంధించిన ఈ కేవైసీ లను వెంటనే అందజేసి ఆ ఖాతాలు చురుకుగా పనిచేసే విధంగా సిద్ధం చేయాలని ఆదేశించారు.సమాచార హక్కు చట్టం కింద ఇకపై అర్జీదారులకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవడం, సమాధానం పంపడం వంటి సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. జిల్లా స్థాయిలో ఆర్టిఐ నోడల్ అధికారిగా డిఆర్ఓ వ్యవహరిస్తారన్నారు. ప్రజా సమాచార అధికారులు నిర్ణీత గడువు 30 రోజుల్లోగా సమాధానం అర్జీదారులకు పంపాల్సి ఉంటుందన్నారు. మీకోసం అర్జీల పరిష్కారానికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. గతంలో ఎన్నోసార్లు చెప్పినప్పటికీ ఇంకా కొందరు అధికారులు పాత పద్ధతిలోనే అర్జీదారుడు ప్రయోజనం పొందినట్లు చూపడం పట్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. మరో రెండు రోజుల్లో కలెక్టరేట్లో మంచి నీటి సీసాల యూనిట్ను ఏర్పాటు చేయబోతున్నామని, అందరికీ కావలసిన గాజు సీసాలతో మంచినీటిని సరఫరా చేస్తామన్నారు. ఆ తదుపరి కలెక్టరేట్లో ఎక్కడ కూడా ప్లాస్టిక్ సీసాలు కనిపించరాదని హెచ్చరించారు. నగరంలోని సత్యసాయి సేవా సమితి స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ప్రతి సోమవారము కలెక్టరేట్లో జరిగే మీకోసం కార్యక్రమానికి వచ్చిన అధికారులు, ప్రజలకు ఉచితంగా అల్పాహారం అందజేయడం అభినందనీయమని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్వచ్ఛంద కార్యకర్తలు సాయి కృష్ణ, నరేంద్ర, సాయిబాబు, మణికంఠలను శాలువులతో ఘనంగా సత్కరించారు. జిల్లాలో పింఛనుదారులకు సంబంధించి ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో గత రెండు సంవత్సరాలుగా 1500 దాకా వైద్య ఖర్చుల బిల్లులు పరిష్కారం కాక పెండింగ్లో ఉండడంతో జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకొని వాటిని ఒక వారంలోగా పరిష్కరించినందుకు జిల్లా పింఛన్దారుల సంక్షేమ సంఘం అధ్యక్షులు జి రామస్వామి నేతృత్వంలో పింఛన్దారులందరూ హర్షం వ్యక్తం చేస్తూ, జిల్లా కలెక్టర్ ను, సంయుక్త కలెక్టర్ ను, డిఆర్ఓ ను శాలువలతో ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో కన్నమ నాయుడు, డ్వామా డి ఆర్ డి ఏ పీడీలు శివప్రసాద్, హరిహరనాథ్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ సోమశేఖర్, డిపిఓ డాక్టర్ జే అరుణ, ఆర్ అండ్ బి ఈ ఈ లోకేష్, డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ యుగంధర్, జిల్లా వ్యవసాయ అధికారి పద్మావతి, గృహ నిర్మాణ సంస్థ జిల్లా అధికారి వెంకటరావు, పౌరసరఫరాల సంస్థ డిఎం శివరాం ప్రసాద్, సర్వే భూ రికార్డుల ఏడి లక్ష్మణ్ తదితర ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## క్షేత్రస్థాయిలో ఫిర్యాదులను పరిశీలించాలి



**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** శాఖధిపతులు క్షేత్ర స్థాయిలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో వచ్చే ఫిర్యాదులను పరిశీలించాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను ఈ సోమవారం ఉదయం ప్రధాన కార్యాలయంలో గల కమాండ్ కంట్రోల్ రూమ్లో నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో వచ్చే ఫిర్యాదులను శాఖాధిపతులు క్షేత్రస్థాయిలో వెళ్లి సమస్య ఏంటి అని పూర్తిగా అర్థం చేసుకొని, ఆ సమస్యకు శాశ్వత పరిష్కారం అందించేటట్టుగా ఫిర్యాదుదారునికి ఆ సమస్యను ఎలా పరిష్కరిస్తామో వివరించి, వారికి సంతృప్తికరమైన పరిష్కారాన్ని అందించాలని, సమస్య పునరావృతం కాకుండా చూసుకోవాలని అన్నారు. గతవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక నివేదికలో వచ్చిన ఫిర్యాదులకు అధికారులు అందించిన పరిష్కారాన్ని సమీక్షించారు. ముందుగా ఇంజనీరింగ్ విభాగంలో ఫిర్యాదును సమీక్షిస్తుండగా, రోడ్డుకు పేవర్ బ్లాక్స్ వెయ్యాలన్న ఫిర్యాదును ఇంకా ఎందుకు పరిష్కరించలేదని, అందుకు గల కారణాలు ఏంటని అడిగారు. ప్రజల సమస్యలకు అధికారులు స్వయంగా తామే క్షేత్రస్థాయిలో పరిశీలించి సత్వర పరిష్కారం అందించాలని అన్నారు. తదుపరి ప్రజారోగ్య విభాగంలో మరో సమస్యను సమీక్షిస్తుండగా, వారు ఇచ్చిన నివేదిక సరిగ్గా లేకపోవడం గమనించి నివేదిక సమర్పించేటప్పుడు అధికారులు అప్రమత్తంగా ఉంటూ తగిన నివేదిక సమర్పించాలని అన్నారు. ఈ సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో మొత్తం 25 ఫిర్యాదులు అందగా అందులో పట్టణ ప్రణాళిక సంబంధించినవి 10, ఇంజనీరింగ్ 7, రెవిన్యూ 3, పబ్లిక్ హెల్త్ 2, ఎస్టేట్ 2, హార్టికల్చర్ 1 ఫిర్యాదులను అందుకున్నారు అధికారులు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్లు ఏ. రవీంద్రరావు, డాక్టర్ డి.చంద్రశేఖర్, చీఫ్ సిటీ ప్లానర్ కె.సంజయ్ రత్నకుమార్, చీఫ్ ఇంజనీర్ ఇంచార్జ్ పి.సత్యకుమారి, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కే అర్జునరావు, సూపరింటెంట్ ఇంజనీర్ (వర్క్స్) వి.చంద్రశేఖర్, డిప్యూటీ డైరెక్టర్ హార్టికల్చర్ చంద్రశేఖర్, ఆర్ ఎఫ్ ఓ మాల్యాద్రి, ఎస్టేట్ ఆఫీసర్ ఏ. శ్రీధర్, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ బి.సోమశేఖర్ రెడ్డి, బయాలజిస్ట్ కామేశ్వరరావు పాల్గొన్నారు.

## మటన్ మార్కెట్కు శాశ్వత తాగునీటి సౌకర్యం



**గన్నవరం, ఫిబ్రవరి 23, మేజర్ న్యూస్ :** గన్నవరం మటన్ మార్కెట్లో ఏళ్ల తరబడి నెలకొన్న తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించింది. ఇక్కడ వ్యాపారం చేసుకుంటున్న 19 మంది దుకాణదారులు నీటి సౌకర్యం లేక పడుతున్న ఇబ్బందులను ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు దృష్టికి తీసుకు వెళ్లగా, ఆయన సానుకూలంగా స్పందించారు. ప్రజా సమస్యల పరిష్కారమే తన ప్రాధాన్యతని చెబుతూ, వెంటనే అధికారులతో మాట్లాడి మార్కెట్ వరకు పైప్లైన్ పనులు పూర్తి చేయించి తాగునీటి సౌకర్యాన్ని అందుబాటులోకి తెచ్చారు. ఈ సందర్భంగా గన్నవరం టౌన్ టీడీపీ అధ్యక్షుడు జాస్తి శ్రీధర్ ని దుకాణదారులు సన్మానం చేశారు. చిరకాల వాంఛను నెరవేర్చినందుకు సంతోషం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. కేవలం వినతి పత్రం ఇచ్చిన కొద్ది రోజుల్లోనే పైప్లైన్ పనులు పూర్తి కావడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. ప్రజల అవసరాలను గుర్తించి వేగంగా నిర్ణయాలు తీసుకునే యార్లగడ్డ వెంకట్రావు వంటి నాయకులు ఉండటం గన్నవరం నియోజకవర్గ ప్రజల అదృష్టమని ఈ సందర్భంగా వ్యాపారులు కొనియాడారు. తమ సమస్య పరిష్కారానికి కృషి చేసిన ఎమ్మెల్యేకు, జాస్తి శ్రీధర్కు, సహకరించిన పంచాయతీ అధికారులకు వారు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు.

## అద్దంకి నాంచారమ్మకి అంగరంగ సంబరాలు



**కోడూరు మేజర్ న్యూస్ :** శ్రీ అద్దంకి నాంచారమ్మ అమ్మవారు కృష్ణానది అవతల ఉన్న కుమ్మరిపాలెం అమ్మవారు వెళ్లే ముందు, విశ్వనాథపల్లి, అగ్నికుల క్షత్రియులు అమ్మవారిని భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా సంబరం చేసుకుంటూ అక్కడ చూడండి మహిళ కత్తి వార్చుకుంటూ అమ్మవారు ఒంటి మీదకు వచ్చినట్లుగా ఎంత ఘనంగా పంపుతున్నారో అమ్మవారిని, ఓం శ్రీ మాత్రే నమః.

## టీడీపీ సీనియర్ నాయకులు మూల్పూరి హఠాన్మరణం



**పమిడిముక్కల మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కపిలేశ్వరపురం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు మూల్పూరి గోవింద ప్రభాకర్ రావు హఠాన్మరణం చెందారు. ఈ నెల 24వ తేదీ మంగళవారం ఉదయం కపిలేశ్వరపురం గ్రామంలో ఆయన అంత్యక్రియలు జరుగుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీకి చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో పాల్గొనవలసిందిగా గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు పిలుపునిచ్చారు.

## మద్యం మత్తులో తండ్రిని నరికి చంపిన కుమారుడు



**పామర్రు మేజర్ న్యూస్ :** తండ్రి మందలించాడనే కారణంతో మద్యం మత్తులో తండ్రిని కొడవలితో నరికి చంపిన సంఘటన పామర్రు మండల పరిధిలోని కొండిపర్రు గ్రామ డిపి గూడెం దళితవాడలో చోటు చేసుకుంది. సేకరించిన వివరాలు ప్రకారం డిపి గూడెంకు చెందిన చదువుల సురేష్ (45)కు చదువుల చంద్ర మహేష్ అనే 22ఏళ్ల అవివాహిత కుమారుడు ఉన్నాడు. సురేష్‌కి భార్య లేదు. వ్యవసాయ కూలిగా పనిచేస్తున్నాడు. కొడుకు చంద్రమహేష్ మద్యానికి బానిస కాగా, తాగవద్దు అని నివారిస్తున్న తండ్రితో గొడవపడ్డాడు. ఈ నేపథ్యంలో తండ్రి సురేష్‌ని మహేష్ కొడవలితో నరికి తీవ్రంగా గాయపరిచాడు. సురేష్‌కు మెడమీద, మరో రెండు చోట్ల తీవ్ర గాయాలు కాగా స్థానికులు చికిత్స నిమిత్తం మచిలీపట్నం ప్రభుత్వ ఆ సుపత్రికి తరలించారు. కాగా అప్పటికే సురేష్ మృతి చెందాడు. సమాచారం అందుకున్న పామర్రు పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించి కేసు నమోదు చేశారు. పామర్రు సిఐ వి.శుభాకర్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## అంగన్వాడీలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి



**గన్నవరం, ఫిబ్రవరి 23, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా అంగన్వాడీ లకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు కళ్ళం వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. ఎపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా గన్నవరం ఐసిడిఎస్ కార్యాలయం వద్ద సోమవారం అంగన్వాడీ కార్యకర్తలు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న వెంకటేశ్వరరావు, ప్రాజెక్ట్ కార్యదర్శి ఎ.కనకదుర్గ మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేసేంతవరకు ఈ ఉద్యమాన్ని కొనసాగిస్తామని, సంఘ నాయకులతో సానుకూలంగా ప్రభుత్వం చర్చలు జరిపి పరిష్కారం చేయక పోతే గత ప్రభుత్వ కాలంలో మాదిరి నిరవధిక సమ్మె చేయడానికి కూడా వెనకాడబోమని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ తాతబ్బాయి, అంగన్వాడీ ప్రాజెక్ట్ అధ్యక్షులు ఎం శాంతి, నాయకులు సత్యవతి, రమాదేవి, సాంబ, పుష్ప, సిఐటియు నాయకులు మిరప నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కారం కోసం రిలే నిరాహార దీక్షలు



**మొవ్వ మేజర్ న్యూస్ :** ఏపీ అంగన్వాడి వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మొవ్వ ప్రాజెక్ట్ కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రమైన మొవ్వ సిడిపిఓ కార్యాలయం వద్ద రిలే నిరాహార దీక్షలను శిబిరాన్ని వ్యవసాయ కార్మిక సంఘం కృష్ణా జిల్లా అధ్యక్షులు శీలం. నారాయణరావు ప్రారంభించారు. 2023 సంవత్సరంలో గత ప్రభుత్వంలో 42 రోజుల సమ్మె చేయడం జరిగిందనిఅప్పటి ప్రభుత్వం సమస్యలు పరిష్కారం కోసం మినిట్స్ కమిటీ వేసి ఆమోదించారనిఅప్పటి ప్రతిపక్షంలో ఉన్న ప్రస్తుత ప్రభుత్వం మేము అధికారంలోకి వస్తే మీ సమస్యలు పరిష్కరిస్తామని చెప్పి 20 నెలలు గడుస్తున్నా నేటివరకు సమస్యలు పరిష్కారం కోసం ఎటువంటి చర్యలు తీసుకోలేదని, ప్రస్తుతం బడ్జెట్ సమావేశాలు జరుగుతున్న మా సమస్యల పై దృష్టి పెట్టి వేతనాలు పెంపు, గ్రాడ్యుటి పెంచి అమలు చేయాలని, మే నెల అంతా వేసవి సెలవులు వర్తింపు చేయాలని, సంక్షేమ పథకాలు అమలు చేయాలని, మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లగా మార్చాలని తదితర సమస్యలపై ప్రాజెక్ట్ స్థాయిలో ఫిబ్రవరి 23,24 తేదీల్లో, జిల్లాస్థాయిలో 26, 27 రాష్ట్రస్థాయిలో మార్చి 2 న ఆందోళన కార్యక్రమాలు నిర్వహించాలని రాష్ట్ర కమిటీ పిలుపు ఇవ్వడం జరిగినదని ప్రాజెక్ట్ అధ్యక్షురాలు దగాని. రాజా రత్నం, కార్యదర్శి శివకుమారి, గౌరవ అధ్యక్షురాలు విజయలక్ష్మిలు తెలిపారు. ఈ నిరాహార దీక్షలో కోశాధికారి సునీత, సెక్టార్ లీడర్‌లు వేదవతి, నాగమల్లేశ్వరి, ఇందిరా, నాంచారమ్మ, కిరణ్మై, నవామణి, ప్రాజెక్ట్ స్థా యిలో టీచర్లు ఆయాలు పెద్ద ఎత్తున రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నారు. సిఐటియు మండల నాయకులు సుబ్రమణ్యం సంఘీభావం ప్రకటించారు.

# రాష్ట్ర బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి తగినన్ని నిధులు కేటాయించాలి

### ఏపీ రైతు సంఘం రాష్ట్రా నాయకులు హనుమానుల సురేంద్రనాథ్ బెనర్జీ



**చల్లపల్లి మేజర్ న్యూస్ :** రాష్ట్ర బడ్జెట్‌లో వ్యవసాయ, అనుబంధ రంగాలకు తగినన్ని నిధులు కేటాయించి రైతాంగాన్ని ఆదుకోవాలని ఏపీ రైతు సంఘం రాష్ట్ర నాయకులు హనుమానుల సురేంద్రనాథ్ బెనర్జీ డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద సిపిఐ, రైతు సంఘం నాయకులతో కలిసి నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక మంత్రి ఈ నెల 14న అసెంబ్లీలో ప్రవేశపెట్టిన 2026-27 బడ్జెట్ రైతాంగాన్ని, ముఖ్యంగా కౌలు రైతులను తీవ్ర నిరాశకు గురిచేసిందని విమర్శించారు. రాష్ట్ర బడ్జెట్లో వ్యవసాయ రంగానికి కేవలం 4.31 శాతం మాత్రమే కేటాయించడం గ్రామీణ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసే విధంగా ఉందన్నారు. అన్నదాత సుఖీభవ' పథకానికి గతంలో రూ. 9.4 వేల కోట్లు ఉంటే ప్రస్తుతం 6.66 వేల కోట్లకు తగ్గించారానితెలిపారు. రాష్ట్రంలో మెజారిటీ భూములు సాగు చేస్తున్న కౌలు రైతుల ప్రస్తావనే బడ్జెట్లో లేకపోవడం దురదృష్టకరమ్మన్నారు. రాష్ట్ర బడ్జెట్‌లో వ్యవసాయం, అనుబంధ రంగాలకు కనీసం పది శాతం నిధులను కేటాయించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల వాగ్దానం మేరకు నూతన కౌలు చట్టాన్ని తీసుకురావాలన్నారు. ధరల స్థిరీకరణకు రూ.3 వేల కోట్లు, వడ్డీ రాయితీకి రూ. 2వేల కోట్లు మ ఉచిత పంట బీమాకు రూ.2వేలకోట్లు కేటాయించాలని కోరారు. మైనర్ ఇరిగేషన్ పనులకు రూ.5వేల కోట్లు కేటాయించి. రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయాలని కోరారు. కేంద్ర బడ్జెట్లో వ్యవసాయరంగానికి నిధులు పెంచేలా కేంద్రం పై ఒత్తిడి తేవాలని కోరారు. పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దార్ కార్యాలయ అధికారికి అందజేశారు. ఈ కార్యక్రంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి అడ్డాడ ప్రసాద్ బాబు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి గుత్తికొండ రామారావు, రైతు సంఘం నాయకులు కొర్రపాటి ముఖర్జీ, చంద్ర సుబ్బారావు, సిపిఐ నాయకులు నక్కా శ్రీను పాల్గొన్నారు.

## కూరాడ గ్రామాన్ని, పాఠశాలను సందర్శించిన ఎంపిడిఓ



**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** సోమవారం కురాడ గ్రామాన్ని మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎండి ఇమ్రాన్ సందర్శించారు. గ్రామంలోని చినదళితవాడలో వీధి లైట్లు, తాగునీటి నుయ్యి వద్ద క్లోరినేషన్ ప్రక్రియ, పారిశుద్ధ్య కార్యక్రమాలను పరిశీలించారు. కొన్ని ప్రాంతాలలో వీధి లైట్లు సరిగా పనిచేయకపోవడం గమనించి వెంటనే మరమ్మతులు చేపట్టాలని పంచాయతీ సిబ్బందికి ఆదేశించారు. తాగునీటి వనరుల వద్ద క్లోరినేషన్ నియమితంగా నిర్వహించాలని, ప్రజల ఆరోగ్యం దృష్ట్యా ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. దీనితో పాటు గ్రామంలోని ఎంపిపి స్కూల్‌ను ఎంపిడిఓ ఇమ్రాన్ సందర్శించారు. పాఠశాలలో హాజరు, మౌలిక వసతులు, పరిశుభ్రత, మధ్యాహ్న భోజన ఏర్పాట్లను పరిశీలించి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. గ్రామంలో గుర్తించిన లోపాలను తక్షణమే సరిదిద్దాలని, గ్రామాభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని ఎంపిడిఓ స్పష్టం చేశారు. గ్రామ పంచాయతీ సిబ్బంది, పాఠశాల సిబ్బంది, గ్రామస్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## డ్రోన్ పైలెట్ -జాబ్ మేళా



**మొవ్వ మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన మొవ్వ వి ఎస్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో జవహర్ నాలెడ్జి సెంటర్ (జే కే సి),ఐ.క్యూ.ఎ. సిల సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన డ్రోన్ పైలెట్ జాబ్ మేళాకు మంచి స్పందన లభించింది. జే కే సి కోఆర్డినేటర్ డాక్టర్ ఏ వి వి వి మల్లేశ్వరమ్మ,ఐక్యూ ఎ సి కోఆర్డినేటర్ కేఆర్ మంజుల ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.మాధవిఅధ్యక్షతన ఈ జాబ్ మేళా నిర్వహించడం జరిగింది. "సొసైటీ ఫర్ లెర్నింగ్ టెక్నాలజీస్" వారు నిర్వహించిన ఈ జాబ్ మేళాకు 58 మంది విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగిందని ప్రిన్సిపాల్ డాక్టర్ మాధవి తెలిపారు.ఎంపికైన అభ్యర్థుల వివరాలు తెలియజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమశీలో అతిథులుగా జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు,యేసే జవాబు సహవాస అధ్యక్షులు వి.పరిశుద్ధ రాజు కళాశాల అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులకు పాల్గొన్నారు.

## క్యాన్సరును సకాలంలో గుర్తించి చికిత్స పొందాలి



**పామర్రు మేజర్ న్యూస్ :** క్యాన్సర్‌ను సకాలంలో గుర్తించడం ద్వారా చికిత్స పొందవచ్చునని బసవతారకం ఇండో - అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ వైద్యులు పేర్కొన్నారు. మండల పరిధిలోని నిమ్మకూరు గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం కళ్యాణ మండపంలో సోమవారం ఎన్టీఆర్ ట్రస్ట్ సహకారంతో ఉచిత క్యాన్సర్ పరీక్షా శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో ప్రత్యేక బస్సు ద్వారా హెచ్ఓడీ కృష్ణ ప్రసాద్ పర్యవేక్షణలో వైద్యులు డాక్టర్ రవిశంకర్, డాక్టర్ స్వర్ణకుమారి, డాక్టర్ జ్యోతి, డాక్టర్ మన్విత, డాక్టర్ శరత్, నర్సింగ్ సిబ్బంది, టెక్నీషియన్లు వైద్య పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పడమట శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ నందమూరి ప్రసాద్, గ్రామస్తులు సూరపనేని అంకినీడు, నందమూరి శివరామకృష్ణ, అనగాని మురళి, భీమవరపు వెంకటరావు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కుదరవల్లి ప్రవీణ్ చంద్ర, పలువురు గ్రామస్తులు పాల్గొని సహకారం అందించారు.

## పైపులైన్ మరమ్మతులు నాణ్యతతో నిర్వహించండి



**గుడ్లవల్లేరు ఫిబ్రవరి 23 మేజర్ న్యూస్:** గుడ్లవల్లేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సమీపంలో జరుగుతున్న మంచినీటి పైప్‌లైన్ మరమ్మత్తు పనులను మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎండి ఇమ్రాన్ పరిశీలించారు. పిహెచ్సీ పరిసర ప్రాంతాల్లో తాగునీటి సరఫరాలో అంతరాయం కలగకుండా ఉండేందుకు పైప్‌లైన్ లీకేజీలు, పాత పైపుల మార్పిడి, కనెక్షన్ పాయింట్ల బలపరిచే పనులను సమగ్రంగా తనిఖీ చేశారు. మరమ్మత్తు పనులు నాణ్యతతో, త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత సిబ్బందికి ఆదేశించారు. ప్రత్యేకంగా ఆసుపత్రి ప్రాంతం కావున రోగులు, సిబ్బంది, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. తాగునీటి సరఫరా నిరంతరంగా, శుద్ధిగా అందేలా క్లోరినేషన్, నీటి నాణ్యతపై కూడా పర్యవేక్షణ కొనసాగించాలని తెలిపారు. గ్రామ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందించడం ప్రభుత్వం ప్రాధాన్యతగా తీసుకుంటోందని, పనులు ఆలస్యం కాకుండా సమయానికి పూర్తి చేయాలని ఎంపిడిఓ స్పష్టం చేశారు. గ్రామ పంచాయతీ సిబ్బంది, సంబంధిత సాంకేతిక సిబ్బంది ఈ పరిశీలనలో పాల్గొన్నారు.

# శేరీకల్వపూడిలో మొబైల్ డయగ్నస్టిక్ యూనిట్ ద్వారా కాన్సర్ పరీక్షలు

**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** మండలంలోని శేరికల్వపూడి గ్రామంలోని విలేజ్ క్లినిక్ వద్ద అధునాతన మొబైల్ డయాగ్నస్టిక్ యూనిట్ బస్సు ద్వారా ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించబడినవి. గ్రామీణ ప్రాంత ప్రజలకు ఆధునిక వైద్య సేవలను వారి గ్రామానికే తీసుకువచ్చే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎండి ఇమ్రాన్ స్వయంగా సందర్శించి పరిశీలించారు. మండలంలోని పలు గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో మహిళలు, వృద్ధులు, ఇతర గ్రామ ప్రజలు హాజరై ఉచిత పరీక్షలు చేయించుకుంటున్నట్లు ఆయన గమనించారు. ముఖ్యంగా క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించేందుకు ఈ పరీక్షలు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. పరీక్షలు నిర్వహించే విధానం, ఉపయోగిస్తున్న వైద్య పరికరాలు, రోగుల నమోదు ప్రక్రియ, రిపోర్టుల అందజేత విధానం వంటి అంశాలపై గుడ్లవల్లేరు పిహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ ఎమ్ యశస్విని అడిగి సమగ్ర వివరాలు తెలుసుకున్నారు. అవసరమైతే అనుమానిత కేసులను ఉన్నత స్థాయి వైద్య సంస్థలకు రిఫర్ చేయబడతాయని వైద్యాధికారి తెలిపారు. గ్రామీణ ప్రజలకు పూర్తిగా ఉచితంగా ఇలాంటి




ఆధునాతన పరీక్షలు అందించడం ప్రభుత్వం ఆరోగ్య రంగానికి ఇస్తున్న ప్రాధాన్యతకు నిదర్శనమని ఎంపిడిఓ ఇమ్రాన్ పేర్కొన్నారు. ప్రజలు ఆరోగ్యంపై నిర్లక్ష్యం చేయకుండా ముందస్తు పరీక్షలు చేయించుకోవాలని, ముఖ్యంగా మహిళలు తప్పనిసరిగా స్క్రీనింగ్ చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా వర్కర్లు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. మండలంలోని ప్రతి గ్రామానికి ఇలాంటి ఆరోగ్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని ఎంపిడిఓ తెలిపారు.

# అత్యుత్తమ నాణ్యతతో తాజా ఉత్పత్తులే లక్ష్యం

**రైతుల సాధికారితకు ప్రాధాన్యం**

**హెరిటేజ్ ఫుడ్స్ వెల్లడి**

**విజయవాడ, ఫిబ్రవరి 20, మేజర్ న్యూస్ :** అత్యుత్తమ నాణ్యతతో కూడిన తాజా ఉత్పత్తులే తమ లక్ష్యమని హెరిటేజ్ ఫుడ్స్ ప్రతినిధి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి ఇంటికి తాజా, ఆరోగ్యకరమైన ఉత్పత్తులు అందించడం, రైతులకు సాధికారత కల్పించడం ఇవే లక్ష్యమన్నారు. లక్షలాది మంది పాడి రైతులకు ఆర్థిక భరోసా కల్పిస్తూ 33 ఏళ్ల ప్రస్థానాన్ని ఘనంగా కొనసాగిస్తున్నామన్నారు. నాలుగు కోట్లతో చిన్న సంస్థగా మొదలైన ఈ సంస్థ ఇప్పుడు రూ.4,000 కోట్లతో భారీ సంస్థగా ఎదిగిన ఈ ప్రయాణంలో 'పారదర్శకత', 'నాణ్యత' తమ విజయ రహస్యాలని పునరుద్ఘాటించారు. మా లక్ష్యానికి కట్టుబడి ఉంటామన్న వాగ్దానం, వినియోగదారులను సంతోషపెట్టడం అనే రాజీలేని నమ్మకంతో మొదలవుతుందని తెలిపారు. నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితుల్లో వెనకడుగు వేయమన్నారు. అది పాలు, పెరుగు, నెయ్యి, పనీర్, ఐస్‌క్రీమ్ ఏ ఉత్పత్తి అయినా సరే నాణ్యతతో ఉండాల్సిందేనన్నారు. మేము తయారు చేసే ప్రతి ఉత్పత్తి ఐదు కీలక తనిఖీ కేంద్రాల ద్వారా 25 నాణ్యత పరీక్షలకు లోనవుతుందని పేర్కొన్నారు. ఈ పరీక్షలు నిబంధనలు సూచించిన దాని కంటే అత్యున్నత పరిశుభ్రత, భద్రతా ప్రమాణాలను కలిగి ఉంటాయన్నారు. ఉన్నత ప్రమాణాలతో కూడిన ఉత్పత్తులు ప్రతి ఇంటికి తాజాగా, సురక్షితంగా, పోషక విలువలతో చేరేలా చూడటం కోసం 500 మందికి పైగా అంకితభావం కలిగిన నాణ్యతా నిపుణులు నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. ఎందుకంటే, మీరు మీ కుటుంబానికి వడ్డించేది కేవలం ఆహారం మాత్రమే కాదని, అది ఒక 'నమ్మకం' అని వివరించారు. ఆ బాధ్యతను గౌరవించాల్సిందేనన్నారు. హెరిటేజ్ వాగ్దానం మీ ఇంటి గుమ్మం దగ్గరే ఆగిపోదన్నారు. రైతులకు సాధికారత కల్పించడం కూడా మా అస్తిత్వంలో ఒక ప్రధాన భాగం అన్నారు. తొమ్మిది రాష్ట్రాల్లో సుమారు మూడు లక్షల మంది పాడి రైతులతో కలిసి పని చేస్తున్నామన్నారు. మూడు దశాబ్దాలకు పైగా ఈ బంధాన్ని కొనసాగిస్తున్నామన్నారు. ఈ భాగస్వామ్యం మూడు శక్తివంతమైన సూత్రాలపై ఆధారపడి ఉందన్నారు. అవి మొదటిది సమయానుకూల చెల్లింపు అన్నారు. ప్రతి నెలా రెండు నుంచి మూడు సార్లు, అనుకున్న సమయానికి, ప్రతిసారీ చెల్లింపులు చేయడమన్నారు. గత 30 ఏళ్లలో ఒక్కసారి కూడా చెల్లింపు రోజును వదులుకోలేదన్నారు. రెండవది పూర్తి పారదర్శకత అన్నారు. పరీక్షలు, కొలతలు, కమ్యూనికేషన్‌లో పూర్తి స్పష్టత ఉంటుందన్నారు. మా రైతులకు ప్రతిరోజూ తాము ఎంత సంపాదిస్తున్నారో కచ్చితంగా తెలుస్తుందన్నారు. మూడవది సరసమైన, పోటీ ధర అన్నారు. నాణ్యత, పరిమాణం ఆధారంగా సరైన ధరను అందించడం ద్వారా వారి గౌరవాన్ని, ఆర్థిక స్థిరత్వాన్ని, నమ్మకాన్ని కాపాడటం అన్నారు. పశువైద్య సహాయం, జంతు సంరక్షణ, నాణ్యమైన మేత, శిక్షణ, డిజిటల్ సాధనాలు, ఆర్థిక రక్షణ ద్వారా నిరంతరం రైతుల సామర్థ్యాన్ని పెంచడానికి పెట్టుబడి పెడతామన్నారు. ఎందుకంటే, సాధికారత పొందిన రైతులే స్థిరమైన జీవనోపాధిని నిర్మించుకోగలరని పేర్కొన్నారు. ఆ స్థిరత్వమే మీరు పొందే ఉత్పత్తుల నాణ్యతలో ప్రతిబింబిస్తుందని తెలిపారు. ఈ సంస్థను సమగ్రత, పారదర్శకత, నిలకడ అనే పునాదులపై నిర్మించామన్నారు. ఎన్నో రకాల ప్రచారాలు, వాదనలు ఉన్న ఈ ప్రపంచంలో మీరు ఎల్లప్పుడూ మూలాల నుంచి వాస్తవాలను తెలుసుకోవాలని కోరారు. ఎవరినీ గుడ్డిగా నమ్మవద్దన్నారు. స్వయంగా సత్యాన్ని తెలుసుకోవాలన్నారు. ఎందుకంటే, హెరిటేజ్‌లో ఒక సూత్రాన్ని నమ్ముతామన్నారు. అది 'చూడడమే నమ్మకం' అన్నారు. 'మా తయారీ ప్రక్రియలను చూడండి, మా నాణ్యతా ప్రమాణాలు గమనించండి, రైతులతో ఎలా కలిసి పని చేస్తున్నామో? స్వయంగా తెలుసుకోండని" తెలిపారు. మూడు దశాబ్దాలుగా ప్రతి రోజూ నిబద్ధతతో పని చేస్తున్నామన్నారు.

## సౌర విద్యుత్ వినియోగదారులకు చెల్లింపులు



**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** ఆంధ్ర ప్రదేశ్ మధ్య ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ సౌర విద్యుత్ వినియోగదారులకు వారు గ్రిడ్‌కు అందించిన అదనపు యూనిట్ల చెల్లింపుల విడుదల జరిగినట్లు ఆపరేషన్ సర్కిల్ పర్యవేక్షక ఇంజనీర్ వి.వి.చిరంజీవి తెలిపారు. కృష్ణాజిల్లా పరిధిలోని 4,636మంది రూఫ్ టాప్ సోలార్ వినియోగదారులకు సోలార్ నెట్‌మీటరింగ్ విధానం ద్వారా గ్రిడ్‌కు అదనంగా సరఫరా చేసిన విద్యుత్ యూనిట్లకు సంబంధించి(నవంబర్ 2025 వరకు) రూ.33.45లక్షల విలువైన చెల్లింపులను విడుదల చేయడం జరిగిందన్నారు. ఈ మొత్తాన్ని నేరుగా వినియోగదారుల బ్యాంకు ఖాతాల్లో శనివారం జమ చేసినట్లు తెలిపారు. డిసెంబర్ 25 నెల నుండి ఫిబ్రవరి 2026 వరకు, సోలార్ నెట్‌మీటరింగ్ విధానం ద్వారా గ్రిడ్‌కు అదనంగా సరఫరా చేసిన విద్యుత్ యూనిట్లకు వినియోగదారులకు వారి బిల్లులలోని సర్దుబాటు చేయడం జరిగిందన్నారు. మార్చి 2026నుంచి అదనంగా సరఫరా చేసిన విద్యుత్ యూనిట్లకు, వినియోగదారులకు వారి బ్యాంకు ఖాతాలకు నేరుగా ప్రతి నెల చెల్లింపులను విడుదల చేయడం జరుగుతుందని చెప్పారు. సౌర విద్యుత్ వినియోగదారులు కేవలం వినియోగదారులు మాత్రమే గాక రాష్ట్ర ఇంధన భద్రతలో వారు భాగస్వాములని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలతో రూఫ్‌టాప్ సోలార్ వైపు ప్రజలు మరింతగా ఆకర్షితులవుతున్నారన్నారు. ఈ చెల్లింపులు సకాలంలో అందించడం ద్వారా మరిన్ని కుటుంబాలు సౌర విద్యుత్ వైపు మొగ్గు చూపుతాయని తాము ఆశిస్తున్నామని చిరంజీవి పేర్కొన్నారు. వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందించడంతో పాటు పునరుత్పాదక ఇంధన వనరులను ప్రోత్సహించడంలో తాము ముందున్నామని వివరించారు.



### కేక్ హౌస్ ప్రారంభించిన జంపాల

**ఇబ్రహీంపట్నం మేజర్ న్యూస్ :** విటిపిఎస్ స్టోర్ ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన కేక్ హౌస్(స్వీట్ షాప్)ను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి జంపాల సీతారామయ్య ఆదివారం సాయంత్రం ప్రారంభించారు. శ్రీ సాయి సుమేఘ హోమ్ ఫుడ్స్ ఆధ్వర్యంలో కేక్ హౌస్ పేరుతో స్వీట్ షాప్ ఏర్పాటు చేశారు. రిబ్బన్ కట్ చేసి షాప్‌ను ప్రారంభించిన అనంతరం ప్రారంభోత్సవం సందర్భంగా మొదటి విక్రయాన్ని స్వయంగా జంపాల సీతారామయ్య చేతుల మీదుగా జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యమైన ఆహార పదార్థాలను ప్రజలకు అందించాలని, నూతనంగా ఏర్పాటు చేసిన షాపు దినదిన అభివృద్ధి జరిగి నిర్వాహకులకు వ్యాపార అభివృద్ధి జరగాలని ఆకాంక్షించారు. అనంతరం కేక్ హౌస్ ప్రారంభించిన జంపాల సీతారామయ్యని యాజమాన్యం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్నుబోయిన చిట్టిబాబు, పర్వతనేని సాంబశివరావు టిఎన్టియుసి ఎన్టీఆర్ జిల్లా సెక్రెటరీ కూచిపూడి దిలీప్ కుమార్ పులిదాసు, స్థానిక కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్ యూనియన్ ఆధ్వర్యంలో.. రిలే నిరాహార దీక్షలు



**జగ్గయ్యపేట, ఫిబ్రవరి 23, మేజర్ న్యూస్ :** ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో సోమవారం చిల్లకల్లు ఐసిడిఎస్ ఆఫీస్ ఎదురుగా రిలే నిరాహార దీక్షలు చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు ఎన్టీఆర్ జిల్లా కమిటీ సభ్యులు బి.రాము,షేక్ గౌస్ మియా మాట్లాడుతూ అంగన్వాడీలకు వేతనాలు పెంచాలి. కనీస వేతనం రూ. 26000/-లు ఇవ్వాలని అన్నారు. పెండింగ్లో ఉన్న 1810 మినీవర్కర్లకు క్వాలిఫికేషన్ రిలాక్సేషన్ ఇచ్చి మెయిన్ సెంటర్లుగా మార్చాలని అన్నారు. గ్రాట్యూటీ అమలుకు గైడ్లైన్స్ రూపొందించాలని ఆయన తెలిపారు. వేతనంతో కూడిన మెడికల్ లీవ్ కూడా ఇవ్వాలని అన్నారు. అంగన్వాడీలకు సంక్షేమ పథకాలు వెంటనే అమలుచేయాలని అన్నారు. హెల్పర్ల ప్రమోషన్లకు నిర్దిష్టమైన గైడ్లైన్స్ రూపొందించి అమలుచెయ్యాలని తెలిపారు. పెండింగ్లో ఉన్న సూపర్వైజర్ పోస్టులు వెంటనే భర్తీచేయాలని కోరారు. మే నెల మొత్తం వేసవి సెలవులు ప్రకటించాలన్నారు. లబ్ధిదారులకు ఆయిల్, కందిపప్పు క్వాంటిటీ పెంచాలి. మెనూఛార్జీలు పెంచాలి అని అన్నారు. ఉచితంగా గ్యాస్ సరఫరా చెయ్యాలని తెలిపారు. ప్రీ స్కూల్ను బలోపేతం చేసేందుకు ఈ క్రింది చర్యలు చేపట్టాలన్నారు. 5 సం॥లోపు పిల్లలందరూ అంగన్వాడీ సెంటర్లో ఉండాలని జీ.ఓ ఇవ్వాలన్నారు. ప్రీ స్కూల్ పిల్లలకు సాయంత్రం స్నాక్స్ ఇవ్వాలన్నారు. ప్రీ స్కూల్ పిల్లలకు తల్లికి వందనం పథకాన్ని అమలు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ యూనియన్ కార్యదర్శి టి.మధుకుమారి అధ్యక్షురాలు షేక్ అల్లాబీ, సువర్చల, రత్న కుమారి, లక్ష్మి,విశాలాక్షి, ఉమారాణి, మేరీ,జానమ్మ,చల్లా కోటేశ్వరి విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

### ఆర్థిక సహాయం అందజేత

**మైలవరం, మేజర్ న్యూస్ :** మైలవరంలో సోషల్ మీడియా ద్వారా సమాచారం తెలుసుకొని ఆర్థిక సహాయం అందించిన తెలుగు యువత అధ్యక్షులు లంక నితీష్ బాబు. చిన్నారి పూనర్విక (ఎస్ ఎం ఎ) అనే అరుదైన వ్యాధితో బాధపడుతున్న సమాచారం తెలిసిన వెంటనే స్పందించి చిన్నారి పునర్వికాకు లంక లితీష్ శనివారం పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ చిన్నారి పునర్వికాకు వచ్చిన ఈ వ్యాధికి, అత్యవసర చికిత్స, అధిక మొత్తంలో ఖర్చవుతుంది అన్నారు. చిన్నారి చికిత్స నిమిత్తం సొసైటీ నీడ్స్ యూ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫండ్స్ కలెక్షన్ చేస్తున్నందున, మీరు చేసే సహాయం ఈ చిన్నారి పెద్ద జీవితమని, ఈ చిన్నారి కి చేసే ఇంజక్షన్ ఎక్కువ ఖర్చుతో ఉందని, ఈ చిన్నారి పునర్విక విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామని అన్నారు.

### విద్యాంజలి 2.0 పై ప్రధానోపాధ్యాయులకు శిక్షణ

**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** సోమవారం ఉదయం 9గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు మండల పరిషత్ కార్యాలయంలో విద్యాంజలి 2.0. పోర్టల్ మీద ఒకరోజు శిక్షణా కార్యక్రమం మండల విద్యాశాఖాధికారి-2 జి. గోపాలరావు అధ్యక్షతన జరిగింది. దీనికి రిసోర్స్ పర్సన్స్ గోపాలరావు, కౌతరం జడ్పీ హెచ్ఎస్ ప్రధానోపాధ్యాయురాలు రజని, ఉపాధ్యాయులు ఎమ్ వెంకటేశ్వరరావు లు వ్యవహరించారు. ఎంఇఓ. జి. గోపాలరావు శిక్షణ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ విద్యాంజలి 2.0 నిర్వచనాలు, లక్ష్యాలు, దాతల సహకారం, పాఠశాలల అభివృద్ధి, వలంటీర్ల సహకారం, ఎఫ్ఎల్ఎన్ సాధించడంలో వలంటీర్ల సహకారం మొదలగు అంశాలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సిఆర్ ఎమ్‌టిలు, ఆర్పీలులు పాల్గొన్నారు.

### గుడ్లవల్లేరు ఫార్మశీ విద్యార్థుల విజయాలు

**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని వి.వి.ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ విద్యార్థులు విజయాలను సాధించారు. ఈ విషయాన్ని సోమవారం ఆ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.లక్ష్మణరావు విలేకరులకు తెలిపారు. విజయవాడలోని కె.వి.ఎస్.ఆర్ సిద్ధార్థ కాలేజ్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్పోర్ట్స్ యుటోరియా 2026 కార్యక్రమంలో తమ విద్యార్థులు విశేష విజయాలు సాధించారన్నారు. ఎంటర్‌టైన్‌మెంట్ క్విజ్ పోటీలో బి. ఫార్మసీ నాలుగవ సంవత్సరం చదువుతున్న ఐశ్వర్య, రూపాదేవి, సాయి చరణ్, ప్రవీణ్ కుమార్ ప్రథమ బహుమతి అందుకోగా, డ్యూయెట్ ఫ్యాషన్ వాక్‌లో మూడవ సంవత్సరం చదువుతున్న ఎస్. రోహిణి ప్రియా, కె. మైత్రి, ప్రథమ బహుమతి సాధించారన్నారు. వెస్ట్రన్ డాన్స్ డ్యూయెట్ విభాగంలో బి.ఫార్మసీ నాలుగవ సంవత్సరం చదువుతున్న పి.తన్మయి, జె.కాంక్ష ద్వితీయ బహుమతి గెలుచుకున్నారని చెప్పారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మణరావు విజేతలను అభినందించారు. అలాగే సాంస్కృతిక కోఆర్డినేటర్ డాక్టర్ వి.రజని విద్యార్థుల ప్రతిభను ప్రశంసిస్తూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా అధ్యాపకులు విజేతలకు శుభాకాంక్షలు తెలియజేశారు.

### స్వర్గీయమండలి విగ్రహానికి ముస్లిం పెద్దలు నివాళులు

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి, దివిసీమ గాంధీ స్వర్గీయ మండలి వెంకట కృష్ణారావు శత జయంతి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. సోమవారం స్థానిక వంతెన సెంటరులోని స్వర్గీయ మండలి విగ్రహానికి అవనిగడ్డ పట్టణ ముస్లిం పెద్దలు ఎం.ఖదీర్ బేగ్, షేక్ బాబావలీ, షేక్ మొగల్ మురాద్ బేగ్, షేక్ బషీర్, షేక్ ఖలీల్, షేక్ ఖాదర్, షేక్ నాగూర్ భాష, అబ్దుల్ మతీన్, ఎండి సాహెబ్, అబ్దుల్ లతీఫ్, షేక్ రబ్బాని, మహమ్మద్ అసతుల్లా, మహమ్మద్ బాజీ, షేక్ హుస్సేన్, మహమ్మద్ వాహేతుల్లా, షేక్ బేగ్, షేక్ యాసిన్, షేక్ మస్తాన్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మండలి వెంకట కృష్ణారావు శత జయంతి కమిటీ, గాంధీ క్షేత్రం కమిటీల ప్రతినిధులు, మండలి అభిమానుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మండలి అభిమానులు కూటమి నాయకులు, మహిళా కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### అంగన్వాడీ వర్కర్స్ రిలే దీక్షలు

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** అంగన్వాడీ వర్కర్లు ఎదుర్కొంటున్న పలు సమస్యల పరిష్కారాన్ని కోరుతూ ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు రిలే నిరాహార దీక్షలను చేపట్టారు. సోమవారం స్థానిక సిడిపిఓ కార్యాలయం వద్ద ప్రాజెక్ట్ కమిటీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు. 2023 సంవత్సరంలో అప్పటి ప్రభుత్వంలో 42 రోజులు సమ్మె చేయగా అప్పటి ప్రభుత్వం సమస్యల పరిష్కారం కోసం మినిట్స్ కమిటీ వేసి ఆమోదించారు.

నాడు ప్రతిప క్షంలో ఉన్న ప్రస్తుత ప్రభుత్వం మేము అధికారంలోకి వస్తే సమస్యలు పరిష్కరిస్తామని చెప్పి 20 నెలలు గడుస్తున్నా ఇంతవరకు ఎటు వంటి పరిష్కారం లేకపోవడంతో ప్రస్తుత బడ్జెట్ సమావేశాలు జరుగుతున్న వేళ తమ సమస్యలపై దృష్టి సారించి వేతనాలు పెంచాలని, తమ సమస్యల ను పరిష్కరిం చాలని డిమాండ్లతో ప్రాజెక్టు స్థాయిలో సోమ, మంగళవారాల్లో రిలే దీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు కమిటీ అధ్యక్షురాలు ఎం. నిర్మల జ్యోతి, కార్యదర్శి అన్నపురెడ్డి. నాగమణి సెక్టార్ లీడర్స్ అంగ న్వాడి వర్కర్స్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎం. పోలి నాయుడు, వ్యవసా య కార్మిక సంఘం జిల్లా నాయకులు పి.మోహన్ రావు పాల్గొన్నారు.

# నేటి నుండి శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం పునఃప్రతిష్ట మహోత్సవాలు





**పమిడిముక్కల మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని తాడంకి గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయం పునఃప్రతిష్టకు నిర్వాహకులు ఘనంగా ఏర్పాట్లు చేశారు. ఈ ప్రతిష్ట మహోత్సవాలు ఈనెల 24, 25, 26 తేదీలలో జరుగనున్నాయి. గతంలో చిన్నదిగా ఉన్న దేవాలయాన్ని గ్రామస్తులు నూతనంగా కమిటీగా ఏర్పాటు చేసుకుని దాదాపు 40 లక్షల రూపాయల అంచనాలతో నూతన దేవాలయ నిర్మాణం, పునఃప్రతిష్ట మహోత్సవాలు చేపట్టారు. శ్రీ పీఠం వ్యవస్థాపకులు పరమపూజ్య శ్రీశ్రీశ్రీ పరిపూర్ణానంద స్వామీజీ ఈ ప్రతిష్ఠా మహోత్సవంలో ముఖ్యఅతిథిగా పాల్గొనున్నారు. ఈ ప్రతిష్ఠా మహోత్సవాల్లో భాగంగా 24వ తేదీ మంగళవారం విఘ్నేశ్వర పూజ, పుణ్యా హవచనం, రక్షాబంధనం, యంత్రాను స్నానము, గంగా పూజ, గోపూజ, లక్ష్మీ పూజ, ధాన్య పూజ, ప్రతిష్ఠామూర్తులకు లక్షణోద్ధారణం, తీర్థ ప్రసాద వినియోగం కార్యక్రమాలు జరుగనున్నాయి. అనంతరం గ్రామంలో అంగరంగ వైభవంగా నూతన విగ్రహాల గ్రామోత్సవం నిర్వహించనున్నారు. సాయంత్రం తిరిగి విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవచనం, వాస్తు పూజ, వాస్తు హోమం, వాస్తు బలి, యాగశాల ప్రవేశం, అంకురారోపణ తదితర కార్యక్రమాలు జరగనున్నాయి. 24వ తేదీ బుధవారం ప్రత్యేక పూజలు అనంతరం ప్రతిష్ఠామూర్తులకు జలాధివాసము, క్షీరాధివా సము కార్యక్రమాలు నిర్వహిస్తారు. 25వ తేదీ గురువారం ఉదయం ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం 10.08 ని.లకు యంత్ర స్థాపన, శ్రీ హనుమత్ లక్ష్మణ సహిత శ్రీ సీతారామచంద్రస్వామి విగ్రహ ప్రతి ష్టాపన, శిఖర ప్రతిష్ట కార్యక్రమాలు జరుగుతాయి. అనంతరం పూర్ణాహుతి, స్వామి వారి శాంతి కళ్యాణం కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా భక్తులకు పెద్ద ఎత్తున అన్న సమారాధన కార్యక్రమం కూడా నిర్వాహకులు ఏర్పాటు చేస్తున్నారు. తాడంకి గ్రామస్తులతో పాటు పరిసర గ్రామాలకు చెందిన భక్తులు కూడా పెద్ద ఎత్తున ఈ ప్రతిష్ఠా కార్యక్రమాలలో పాల్గొని స్వామివారిని దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించవలసిందిగా నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు.

# జిల్లాలో ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు

## పరీక్షా కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ డా. జి.లక్ష్మీశ





**ఎన్టీఆర్ జిల్లా, ఫిబ్రవరి 23, మేజర్ న్యూస్ :** జిల్లాలో ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు సోమవారం ప్రారంభం కాగా ప్రశాంత వాతావరణంలో జరుగుతున్నాయి. కలెక్టర్ డా. జి.లక్ష్మీశ నగరంలోని వివిధ పరీక్షా కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. శారదా కళాశాల, పీబీ సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలోని పరీక్షా కేంద్రాలను పరిశీలించారు. పరీక్షలు పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో, నియమావళి ప్రకారం జరుగుతున్నాయా అనే అంశాలను స్వయంగా పరిశీలించారు. పరీక్షా కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లు, సీసీ కెమెరాల పనితీరు, సరైన విధంగా హాజరు నమోదు, ఇన్విజిలేటర్ల విధుల నిర్వహణ వంటి అంశాలను సమగ్రంగా సమీక్షించారు. పరీక్షా హాళ్లలో విద్యార్థులు సౌకర్యవంతంగా పరీక్ష రాయడానికి తగిన డెస్కులు, లైటింగ్, ఫ్యాన్లు, తాగునీటి సదుపాయం, ఫస్ట్ ఎయిడ్ వంటి ఏర్పాట్లు ఉన్నాయా అని పరిశీలించారు. మాల్ ప్రాక్టీసులను పూర్తిగా నివారించేందుకు ఫ్లయింగ్ స్క్వాడ్లు, సిట్టింగ్ స్క్వాడ్లు క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద సెక్షన్ 144 అమల్లో ఉన్నందున అనవసరంగా ఎవరూ గుమికూడరాదని, తల్లిదండ్రులు, ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు సమయానికి కేంద్రాలకు చేరుకునేలా, పరీక్షా నియమాలు కచ్చితంగా పాటించేలా చూడాలన్నారు. పరీక్షలను సజావుగా, నిరాటంకంగా నిర్వహించేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేస్తున్నాయని కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా 36,928 మంది మొదటి సంవత్సరం విద్యార్థులు, 39,980 మంది ద్వితీయ సంవత్సరం విద్యార్థులు మొత్తం 76,908 మంది విద్యార్థులకు 98 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఉదయం 9 గం. నుంచి మధ్యాహ్నం 12 గం. వరకు పరీక్షలు జరుగుతున్నాయి. తనిఖీల్లో జిల్లా ఇంటర్మీడియెట్ విద్యాధికారి బి.ప్రభాకరరావు తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛమైన ఓటర్ల జాబితా తయారీకి సహకరించాలి



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** జిల్లాలో అన్ని పోలింగ్ స్టేషన్ల పరిధిలో బూత్ స్థాయి ఏజెంట్లను నియమించి స్వచ్ఛమైన ఓటర్ల జాబితా తయారీకి సహకరించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టర్, కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలోని ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల గోదామును తనిఖీ చేసి అందులోని ఈవీఎంలను పరిశీలించారు. అనంతరం తన ఛాంబర్ లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎన్నికల అంశాలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఓటర్ల జాబితా తయారీలో బూత్ స్థాయి అధికారులకు రాజకీయ పార్టీల బూత్ స్థాయి ఏజెంట్ల సహకారం చాలా అవసరం ఉందన్నారు. వచ్చే ఏప్రిల్ నెలలో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రతి రాజకీయ పార్టీ వారికి చెందిన బూత్ స్థాయి ఏజెంట్లను తప్పనిసరిగా నియమించాలన్నారు. తద్వారా స్వచ్ఛమైన ఓటర్ల జాబితా రూపొందించుటకు అవకాశం లభిస్తుందన్నారు. ఇప్పటివరకు తెలుగుదేశం పార్టీ కొంతవరకు బూత్ సాయి ఏజెంట్లను నియమించిందని మిగిలిన పార్టీలు కూడా వెంటనే బిఎల్ఏలను నియమించాలని సూచించారు. ఇప్పుడు బూత సాయి ఏజెంట్లను నియమించుకోకుండా ఆ తర్వాత ఓటర్ల జాబితా సరిగా లేదని వేలెత్తి చూపడం సరికాదని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లాలో ఫారం 6, 7, 8 క్లెయిములకు సంబంధించి మొత్తం 76,170 అర్జీలు అందగా అందులో 73,474 అర్జీలను పరిష్కరించామని, మిగిలిన 2,696 అర్జీలు పురోగతిలో ఉన్నాయన్నారు. జిల్లాలో 1769 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, అందులో 32 పోలింగ్ కేంద్రాల స్థలాలను మార్చేందుకు ప్రతిపాదనలు చేశామని, మరో 170 పోలింగ్ కేంద్రాలను నామకరణం మార్చాలని ప్రతిపాదించామని, 73 కొత్త పోలింగ్ కేంద్రాలు ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపించామని తెలిపారు. ఆ ప్రకారం మొత్తం 1842 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు అయ్యే అవకాశం ఉందన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ చంద్రశేఖర రావు, టిడిపి, బిజెపి, సిపిఐ, వైసీపీ, బీఎస్పీ ల ప్రతినిధులు బియం.వి.దాస్, పివి గజేంద్రరావు, కొడాలి శర్మ, సిలార్ దాదా, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.





## ప్రశాంతంగా ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు

**మొవ్వ మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన మొవ్వ క్షేత్రయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు సోమవారం నుంచి ప్రశాంతగా ప్రారంభమై య్యాయి. ఈ సందర్భంగా పరీక్షలు రాయటానికి తరలివచ్చిన మొదటి సంవత్సరం విద్యార్థిని, విద్యార్థులను అధికారులు క్షుణ్ణంగా తనిఖీలు చేశారు. మొదటి సంవత్సరం జనరల్ గ్రూప్, వృత్తి విద్యా కోర్సు విద్యార్థులు కలిపి 168 మంది హాజరు కావలసి ఉండగా152 మంది పరీక్షలకు హాజరయ్యారు. 16మంది విద్యార్థులు గైరహాజరయ్యారు. ఘంటసాల మహాత్మా గాంధీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్లస్ (బాలికల కళాశాల) నుంచి మొదటి సంవత్సరం విద్యార్థిని పరీక్షలకు హాజరైనారు. ముఖ్య పర్యవేక్షణ అధికారి ఎం.శ్రీనివాసరావు, డిపార్ట్మెంటల్ ఆఫీసర్ ఎం.ఆదివిష్ణు పర్యవేక్షించారు. పరీక్షల ప్రారంభం రోజు సిటింగ్ స్క్వాడ్ అవనిగడ్డ కళాశాల హిందీ అధ్యాపకులు ఎం.చంద్రశేఖర్ తనిఖీలు నిర్వహించారు.

## పాఠశాలల్లో 100 రోజుల ప్రణాళిక అమలును పరిశీలించిన ప్రత్యేక బృందం



**పామర్రు మేజర్ న్యూస్ :** మండలంలోని పలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలలో జిల్లా విద్యాశాఖ ఏర్పాటు చేసిన ప్రత్యేక బృందం పరిశీలన చేసింది. మొవ్వ మండల విద్యాశాఖ అధికారి – 2 కె. శ్రీలక్ష్మి నేతృత్వంలోని సబ్జెక్టు టీచర్ల బృందం మండలంలోని ఉన్నత పాఠశాలలలో 10వ తరగతి విద్యార్థుల ప్రగతిని పరిశీలించింది. వందరోజుల ప్రత్యేక ప్రణాళిక అములులో భాగంగా విద్యార్థుల ప్రగతిని ఉపాధ్యాయుల బృందం పరిశీలించి తగు సూచనలు సలహాలను అందజేశారు. మండల కేంద్రమైన పామర్రులోని శ్రీ కంచర్లరామారావు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కనుమూరు, పసుమర్రు లలోని జిల్లా పరిషత్ పాఠశాలలలో ఈ బృందం పర్యటించింది. ఆయా పాఠశాలలలో 10వ తరగతి విద్యార్థులకు నిర్దేశించిన వందరోజుల ప్రత్యేక ప్రణాళిక అమలు జరుగుతున్న తీరుపై ప్రత్యేకంగా పరిశీలించి ఆయా సబ్జెక్టులలో విద్యార్థులు ఏ విధంగా మెరుగయ్యారనే విషయాలను తెలుసుకున్నారు. ఆయా పాఠశాలల్లోని సబ్జెక్టు ఉపాధ్యాయులతో చర్చించి విద్యార్థులు మెరుగైన తీరును అడిగి తెలుసుకున్నారు. అలాగే మార్చిలో జరుగనున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో విద్యార్థులు అవలంబించాల్సిన విధానాన్ని వారికి వివరించారు. ప్రతి ఒక్క విద్యార్థి తప్పనిసరిగా ఉత్తీర్ణత సాధించేందుకు అవసరమైన సూచనలు, సలహాలను అందించారు. ఈ పర్యటనలో మొవ్వ మండల విద్యాశాఖ అధికారి – 2 కె.శ్రీలక్ష్మి, మొవ్వ మండలంలోని కోసూరు క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు సమాధానరావు, సబ్జెక్టు ఉపాధ్యాయులు పోతురాజు (తెలుగు), వి.ఎం.సోలంకి (హిందీ), ఎం.అనురాధ (ఇంగ్లీష్), ఎం.రాణి (లెక్కలు), పి.శివ కోటేశ్వరరావు (ఫిజికల్ సైన్స్), పి.సుధారాణి (బయోలాజికల్ సైన్స్), జి.సుబ్బారావు (సోషల్), ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సీఆర్పీలు పాల్గొన్నారు.


19 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు, ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999